


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:194 శుక్రవారం ,5-9-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు

# పూర్తి చేయండి

- 2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తి కావాలి
- ఈ ఏడాది నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు మొదలు పెట్టండి
- పోలవరం ప్రాజెక్టుపై జల వనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, అక్టోబరు 03: లక్ష్యం న్యూస్**-గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్టు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా 74 శాతం మేర పూర్తైనట్టు సీఎంకు తెలియచేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలని.. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేఎల్ బండ్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.



### పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు

దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం వద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. వచ్చే వర్షాకాల సీజన్‌లోగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కే.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు

# మలేషియా కంపెనీల ఆసక్తి



**అమరావతి... లక్ష్యం న్యూస్**

అమరావతిలో రాబోయే ఐదేళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి.ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి,ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది..పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు...ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ అయ్యారు...ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్ కో మంత్రి పప్పారాయుడు,క్లాంగ్ ఎంపీ గనబతిరావ్,మలేషియా - ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు,పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..అమరావతి అభివృద్ధికి భారత్ తో కలిసి పనిచేస్తామని మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు...ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్ట్ ల గురించి మంత్రి నారాయణకు వివరించారు...ప్రధానంగా ఐదు కీలక సెక్టార్ లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయి..ఎడ్యుకేషన్,టూరిజం - హాస్పిటాలిటీ,ట్రేడ్ అండ్ కామర్స్,రియల్ ఎస్టేట్(టెక్నాలజీ ట్రాన్స్ ఫర్,అభివృద్ధి,మౌళిక వసతులు కల్పన),తెలుగు సంస్కృతి,సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్ ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు.అమరావతిలో మెడికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది...అలాగే ఫైవ్ స్టార్ హెటల్స్ ఏర్పాటుకు బెర్జయగ్రూప్ ముందుకొచ్చింది. లిప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి...మంత్రి నారాయణఅమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్దంగా అమరావతి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు...ఇప్పటికే 51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి,పనులు కూడా ప్రారంభమయ్యాయని,నిర్ధేశిత గడువులతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు..కేపిటల్ సిటీలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరోగా,1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు రెండేళ్లలోగా, అధికారులు,ఉద్యోగులు,ప్రజాప్రతినిధులకు చెందిన 4000 ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు మంత్రి.అలాగే పాలనా భవనాలైన సచివాలయం టవర్లు,అసెంబ్లీతో పాటు హైకోర్టు భవనాలను రెండున్నరేళ్లలో పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకుని ముందుకెళు న్నామన్నారు.గత మూడు నెలలుగా వర్షాల వల్ల పనులకు కొంతమేర ఆటంకం కలిగిందని....రాబోయే రోజుల్లో పనులు వేగవంతం అవుతాయని మంత్రి నారాయణ మలేషియా బృందానికి వివరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర భారీ వర్షాలు వరద పరిస్థితులపై హోం మంత్రి అనిత సమీక్ష





అమరావతి: లక్ష్యం న్యూస్

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరదల ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద సహాయక చర్యల్లో NDRF, SDRF, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు.విపత్తు సమయంలో ప్రజలు తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు. విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశం వచ్చిన వెంటనే

## స్వచ్ఛ సర్వేక్షణ్ తరహాలో

# రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అవార్డులు

- పారదర్శకంగా మూడు దశల ఎంపిక ప్రక్రియ
- రాష్ట్ర స్థాయిలో 69, జిల్లా స్థాయిలో 1,257 మంది విజేతలకు సత్కారం
- ఈ నెల 6 న స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధానం
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి

**విజయవాడ, లక్ష్యం న్యూస్**

స్వచ్ఛభారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డులను ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేయనున్నట్లు శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా స్వచ్ఛ జిల్లాగా అవార్డు కు ఎంపికయ్యిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 మంది, జిల్లా స్థాయిలో 1,257 మంది, మొత్తంగా 1,326 మంది విజేతలకు బహుమతులు అందజేయనున్నారన్నారు. ఒకటి నుంచి మూడు లక్షల జనాభా ఉన్న పట్టణాల విభాగంలో గుంటూరు జిల్లాలోని మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలు అగ్రస్థానాల్లో నిలిచాయని అన్నారు. 50,000 లోపు జనాభా ఉన్న పట్టణాల విభాగంలో చిత్తూరు జిల్లా పలమనేరు మునిసిపాలిటీ, కుప్పం మున్సిపాలిటీ, నెల్లూరు జిల్లా ఆత్మకూరు మునిసిపాలిటీ గుర్తింపు పొందాయని తెలిపారు. దేశంలోనే రాష్ట్ర స్థాయిలో జరిగిన అతి పెద్ద శుభ్రత సర్వే అని ఆయన తెలిపారు. అవార్డుల ఎంపిక ప్రక్రియను మూడు దశల్లో పారదర్శకంగా జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో 1,12,833 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించామని, సాసా (స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర) పోర్టల్, మొబైల్ యాప్ లతో అనుసంధానించి ఈ అవార్డుల ఎంపిక ప్రక్రియ నిర్వహించామని తెలిపారు.పట్టణాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు వంటి, వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరచిన వారికి అవార్డులు అందజేయనున్నారని తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, 'రెడ్యూస్ - రీయూజ్ - రీసైకిల్' చేయడం వంటి విషయాల్లో సరికొత్త ఆలోచనలు చేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశామన్నారు. కొన్ని గ్రామ పంచాయతీలు శుభ్రత విషయంలో అత్యుత్తమ పనితీరును ప్రదర్శించాయని, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలంలోని చౌదువాడ, ప్రకాశం జిల్లా చీమకూర్తి మండలంలోని ఆర్.ఎల్. పురం, కొనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని లొల్ల, కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని చల్లపల్లి, వైయస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలంలోని చెన్నూరు, చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలోని కానమకులపల్లె గ్రామాలు విజేతలుగా నిలిచాయన్నారు. విజేతల పూర్తి వివరాలు సాసా పోర్టల్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల 6వ తేదీ న నగరంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాయంత్రం 4 గంటలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనిల్ కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో తెలియజేశారు..

# 9న అనకాపల్లికి వైయస్ జగన్..

**అనకాపల్లి: లక్ష్యం న్యూస్**

వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ‌ఈ నెల 9వ తేదీన అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీ)ని సందర్శించి.. అక్కడ జరిగిన నిర్మాణ పనులను పరిశీలిస్తారని వైయస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "వైయస్ జగన్ హయాంలో చేపట్టిన 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ఒక చరిత్ర. కానీ, విద్యా వైద్యాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేస్తున్నారు. ఏకంగా అందులో పది మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారు. తన అనునాయులకు మెడికల్ కాలేజీలను కట్టబెడుతున్నారు. తద్వారా వైయస్ జగన్‌కు మంచి పేరు రాకుండా అడ్డుకుంటున్నారు. కానీ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.చంద్రబాబు ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశారు. కళ్లుండి కబోదుల్లా టిడిపి నేతలు వ్యవహరిస్తున్నారు. స్పీకర్ అయ్యన్న అవగాహనతో మాట్లాడాలి. ఆయన మెడికల్ కాలేజీని సందర్శిస్తే నిర్మాణం జరిగిందో లేదో తెలుస్తుంది. మెడికల్ కాలేజ్ నిర్మాణం జరగకపోతే ప్రైవేటీకరణ ఎలా చేస్తున్నారు. చంద్రబాబు నిర్ణయాలపై ప్రజలు ఛీ అంటున్నారు. అయినా ఆయన సిగ్గు తెచ్చుకోవడం లేదు. కేవలం వైయస్ జగన్ మీద కక్ష సాధింపు చర్యతో మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారు అని అన్నారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. వైయస్ జగన్ అధికారంలోకి రాకముందు 11 మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఉండేవి. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు. పేదవాడికి ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నర్సీపట్నం మెడికల్ కాలేజీను వైయస్ జగన్ సందర్శిస్తారు.

## రాష్ట్రంలో మరో కొత్త పథకానికి

# కూటమి ప్రభుత్వ శ్రీకారం

- ఆటో డ్రైవర్ సేవలో... పథకాన్ని రేపు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు సభకు హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**అమరావతి, అక్టోబర్ 3: లక్ష్యం న్యూస్**

కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం....ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు.

### 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి

సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది.

### హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి

వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగింది.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## భారత్‌లో పెరుగుతున్న విడాకులు..

భారత్‌లో విడాకుల ట్రెండ్ భారీగా పెరుగుతోందని ఓ సర్వేలో వెల్లడైంది. ఇక విడాకులు తీసుకున్న తర్వాత పురుషులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభంపై ఈ సర్వే సంచలన విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఇక విడాకుల ఖర్చులు, విడాకుల తర్వాత భరణం చెల్లింపుల కోసం 42 శాతం మంది పురుషులు అప్పులు చేస్తున్నారని వెల్లడైంది. అదే సమయంలో పురుషులు సంపాదించే సంపాదనలో ఏటా 38 శాతం సొమ్మును.. విడాకుల తర్వాత మెయింటెనెన్స్ కింద చెల్లిస్తున్నారని ఈ సర్వేలో తేలింది. ఈ సర్వే ప్రకారం.. విడాకుల ఆర్థిక భారం పురుషులపైనే పడుతోందని వెల్లడించిందిమన దేశంలో రోజురోజుకూ విడాకులు తీసుకుంటున్న వారి సంఖ్య అమాంతం పెరిగిపోతుండటం తీవ్ర సంచలనంగా మారుతోంది. అయితే విడాకులు అనేది కేవలం మానసిక వేదన మాత్రమే కాకుండా.. జీవితంలో ఎదురయ్యే అతిపెద్ద ఆర్థిక సంక్షోభం అని తాజాగా నిర్వహించిన ఒక కొత్త అధ్యయనం నిరూపించింది. భారతదేశంలోని టైర్ 1, టైర్ 2 నగరాల్లో విడాకులు తీసుకున్న కొంతమందిపై ఓ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో సంచలన విషయాలు బయటికి వచ్చాయి. విడాకుల తర్వాత ఒక పురుషుని ఆదాయంలో ఏడాదికి 38 శాతం భరణం , మెయింటెనెన్స్ వంటివి చెల్లించేందుకే ఖర్చు అవుతున్నట్లు వెల్లడించింది. అదే సమయంలో 42 శాతం మంది వ్యక్తులు.. విడాకుల సమయంలో చెల్లించే భరణం కోసం రుణాలు తీసుకుంటున్నట్లు తేలిందిఫైనాన్స్ మ్యాగజైన్ అనే సంస్థ భారత్‌లోని టైర్ 1, టైర్ 2 వంటి నగరాలకు చెందిన 1,258 మందిపై నిర్వహించిన 2025 సర్వే ప్రకారం.. విడాకుల ఆర్థిక భారం పూర్తిగా పురుషులపైనే పడుతోందని వెల్లడించింది. విడాకుల తర్వాత మెయింటెనెన్స్ చెల్లించేందుకు.. పురుషులు తమ వార్షిక ఆదాయంలో సగటున 38 శాతం ఖర్చు చేస్తున్నట్లు ఈ సర్వే వివరించింది. దాదాపు 49 శాతం మంది పురుషులు విడాకులకు సంబంధించిన ఖర్చుల కోసం రూ.5 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేసినట్లు వెల్లడైంది. ఇక ఇందులో మరో ఆందోళన కలిగించే విషయం ఏంటంటే.. 42 శాతం మంది పురుషులు భరణం చెల్లింపులు లేదా న్యాయ ప్రక్రియల కోసం రుణాలు తీసుకుంటున్నారని తెలిపింది.భరణం చెల్లించే పురుషుల్లో 29 శాతం మంది సెటిల్‌మెంట్ తర్వాత తమ ఆస్తుల నెట్ వర్త్ ప్రతికూలంగా మారిందని ఈ సర్వేలో వెల్లడించారు. ముందస్తు ప్రణాళిక లేకుండా ఇలాంటి విడాకుల ఖర్చులు ఉంటే.. ఆర్థికంగా చాలా సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోతారని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. విడాకులు తీసుకున్న పురుషుల్లో దాదాపు సగం మంది విడాకుల తర్వాత తమపై పడే ఆర్థిక భారాన్ని ముందుగా అంచనా వేయలేకపోతున్నారని ఈ సర్వే పేర్కొంది. కోర్టు ఫీజులు, లాయర్ ఖర్చులు, భరణం, పిల్లల నిర్వహణ ఖర్చులతో ఈ భారం భారీగా పెరుగుతోందని తెలిపింది.ఈ సర్వే పాల్గొన్న ఒక వ్యక్తి తన 7 ఏళ్ల న్యాయ పోరాటానికి సుమారు రూ.8-9 లక్షల వరకు ఖర్చు అయిందని.. దీనివల్ల మానసికంగా, ఆర్థికంగా తాను పూర్తిగా కుంగిపోయానని తెలిపారు. ఇటీవలి కాలంలో విడాకుల సమయంలో భరణం మొత్తాన్ని పెంచుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతున్నాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో మొత్తం విడాకుల రేటు దాదాపు 1 శాతం వద్ద తక్కువగానే ఉన్నప్పటికీ.. బెంగళూరు, ఢిల్లీ, ముంబై వంటి పట్టణ ప్రాంతాల్లో గత కొన్నేళ్లలో విడాకుల కేసులు 30 నుంచి 40 శాతం పెరిగినట్లు తెలుస్తోంది.బాంబే హైకోర్టు, ఫ్యామిలీ కోర్టులో లాయర్ అయిన అదితి మోహోని భార్యాభర్తల జీవితంలో వచ్చే ఆర్థిక నష్టాన్ని నివారించడానికి లేదా దాన్ని తగ్గించడానికి కొన్ని కీలక సూచనలు చేశారు. పెళ్లికి ముందు భార్యాభర్తలు ఇద్దరూ స్పష్టమైన ఆర్థిక నియమాలను ఏర్పరచుకోవాలని.. వాటిని డాక్యుమెంట్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఆదాయాన్ని ఎలా పంచుకోవాలి అనేదానిపై నిర్ణయం తీసుకుని జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని సూచించారు. భార్యాభర్తల్లో ఒకరు ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే ఉంటే.. వారి పేరు మీద ఆస్తులు లేదా బీమాను సృష్టించాలని తెలిపారువిడాకుల సమయంలో ఆస్తులు, అప్పులు, ఆదాయం, భరణం, పిల్లల పోషణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని, రికార్డుల కాపీలను భద్రపరుచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హక్కులను కాపాడుకోవడానికి, సాఫీగా మారడానికి ఫ్యామిలీ లాయర్ లేదా ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఆర్థిక విషయాల్లో భార్యాభర్తలిద్దరూ ముందే ఒక అభిప్రాయానికి వస్తే.. తర్వాత ఎదురయ్యే ఒత్తిడిని నివారించవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. విడాకులకు సంబంధించిన న్యాయ ప్రక్రియలను ప్రారంభించడానికి ముందే కనీసం 6 నెలల ఖర్చులకు సరిపడా డబ్బును సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇది లీగల్ ఫీజులు, అద్దె, రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

# పాతకాపుకే కమలం టిక్కెట్

**హైదరాబాద్, అక్టోబరు 3, లక్ష్యం న్యూస్**

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమా?ల చేపట్టాలని సూచించారు.జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది.మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది.టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చుట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు.మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి

# దొంగలు హల్ చల్ 10 లక్షల విలువ చేసే ఆభరణాలు చోరీ





**అక్టోబర్ 03 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని తూములూరు గ్రామంలో బీరువాతాళాలు పగలగొట్టి సుమారు పది లక్షల రూపాయల విలువైన 96 గ్రాముల ఆవరణములు చోరీకి గురయ్యాయి. మధుసూదన రావు రాజోలులో రైస్ మిల్ నడుపుతుండగా, ఆయన భార్య, పిల్లలు దసరా పండుగకు సెలవులు సందర్భంగా నరసరావుపేట వెళ్లారు. ఎవరూ లేరని గమనించిన దొంగల ముఠా టైము చూసుకుని ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనం చేశారు. మధుసూదనరావు ఇంటి వైపు వెళ్ళుచున్నటువంటి స్థానికులు తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించి, వారికి సమాచారం ఇవ్వడంతో వారు తమ ఇంటికి వచ్చి చూసి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కొల్లిపర్రు పోలీస్ వారు ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులకు పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఇటువంటి దొంగతనములు తరచూ సమీపిస్తున్నాయి కనుక మీరు మీ ఇళ్లల్లో ఉన్నటువంటి నగదు, ఆభరణాలు తగు భద్రతలో ఉంచుకోవాలని కోరుచున్నారు. ప్రజలు తమ ఇళ్లకు సీసీటీవీ కెమెరాలను కనుక బిగించుకున్నట్లయితే ఇటువంటి దొంగతనాలను అరికట్టవచ్చు అని పోలీసు వారు హెచ్చరిస్తున్నారు.

# అభివృద్ధిలో రాకెట్ వేగంతో దూసుకుపోతున్న మండూరు సొసైటీ బ్యాంకు

## మండూరు పంచాయతీకి గ్రీన్ వెహికల్ అందించిన మండూరు బ్యాంక్ అధ్యక్షులు శివమణి గౌడ్

**దెందులూరు, అక్టోబర్ 3 : (లక్ష్యం)**
దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో మండూరు విశాల సహకార పరపతి సంఘం సొసైటీ బ్యాంకు అభివృద్ధిలో దూసుకుపోతుందని రైతుల సంక్షేమం, రైతులకు అవసరమైన రుణాల అందజేత, సీజనకు రైతులు అవసరమైన ఎరువులు అందజేత, పంచాయతీలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ మండూరు సొసైటీ బ్యాంకు ఆదర్శంగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ యువ నేత, మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ అన్నారు. పెదవేగి మండలం మండూరు గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర , మన గ్రామం స్వచ్ఛత అనే కార్యక్రమంలో భాగంగా మండూరు విశాల సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి గ్రీన్ వాహనాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, సోదరులు టిడిపి నేత చింతమనేని విష్ణు ఆధ్వర్యంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ లు వెలవెల నాగరాజు,



రాజారావు, మండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గారపాటి వాసులతో కలిసి మండూరు బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ గ్రీన్ వాహనాన్ని పంచాయతీకి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో బలుసు సుజన్, బలుసు లోకేశ్వరరావు, సొసైటీ బ్యాంకు కార్యదర్శి ప్రసాదరావు



సిబ్బంది ఉన్నారు. రైతులుకి అవసరమైన ఎరువులు ముందస్తుగానే మండూరు విశాల సహకార పరపతి సంఘం గోడౌన్ లో సిద్ధంగా ఉంచడం జరిగిందని రైతులకు ఎప్పుడు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మండూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు శివమణి గౌడ్ అన్నారు.

# ఏలూరులో ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**ఏలూరు అక్టోబర్ 3( లక్ష్యం) ప్రతినిధి:**
భగవంతునికి, భక్తులకు అనుసంధానంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానాన్ని విశేషంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నూతన ధర్మకర్తల మండలిపై ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్‌పై నిషేధాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ఆలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేలా ఆలయ చైర్మన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు నగరానికి మకుటాయమానంగా నిలిచే రామచంద్రరావుపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య చంటి గారు, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు గారు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి నూతన ధర్మకర్తల మండలికి సరికొత్త తరహాలో దిశానిర్దేశం చేయడంతో పాటూ ప్లాస్టిక్ నిషేధంపై వారికి సరికొత్త ప్రణాళిక నిర్దేశించారు. రామచంద్రరావు పేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పాలడుగు వెంకట రమాదేవి, ఇతర ధర్మకర్తల ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, ఇతర ధర్మకర్తలతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం ధర్మకర్తల మండలికి పెద్ద ఎత్తున పోటీ ఏర్పడిందని, అయితే కూటమి నాయకులందరూ సహకరించడంతో భక్తిభావం కలిగిన వారికి ధర్మకర్తల మండలిలో అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఆలయ పవిత్రతను కాపాడినప్పుడే దేవాలయం విశిష్టత పెరిగి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చేందుకు



అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఎటువంటి కల్మషాలు లేకుండా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. దాతల సహకారం తీసుకుంటూ భగవంతునికి, భక్తులకు అనుసంధానంగా ఆలయాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఏలూరు నగరంలోని అన్ని ప్రధాన ఆలయాల చైర్మన్లు సమావేశమై ప్లాస్టిక్ నిర్మూలనకు సమిష్టి నిర్ణయం తీసుకుని అన్ని ఆలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కనీసం 50శాతం ప్లాస్టిక్ నిర్మూలన జరిగితే ఇది మిగిలిన వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. విశిష్టమైన రోజుల్లో ఆయా ఆలయాల్లో సామాన్యులకు దైవదర్శనం త్వరగా జరిగేందుకు ముఖ్యుల దర్శన వేళలను కుదించాలని ఆయన సూచించారు. ఏపీఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ దైవ చింతన కలిగిన వారికి, ఏలూరు జనసేన పార్టీ నుండి మా సోదరుడు బొత్స మధు కు ఆలయాల పాలక మండళ్ళలో అవకాశాలు కల్పించినందుకు ఎమ్మెల్యే బడేటి చంటికి అభినందనలు తెలిపారు. శ్రీవారి వారసునిగా నాల్గొవసారి ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన ఈతకోట శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఆలయ నూతన చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సేవచేసుకునే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే బడేటి చంటికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, రాజేంద్ర ప్రసాద్ దంపతులను ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఇతర ప్రముఖులు సత్కరించారు. అలాగే నాల్గొవసారి ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన ఈతకోట శ్రీనివాసరావుకు అభినందనలు వెల్లువెత్తాయి. మిగిలిన ధర్మకర్తలను కూడా పలువురు సత్కరించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ, మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి రేణుక, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, జనసేన జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, నగర అధ్యక్షులు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, వీర మహిళలు, పలువురు కూటమి నాయకులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మీరే .. వారదులు

**గుంటూరు, అక్టోబరు 3 లక్ష్యం ప్రతినిధి**
మీరే వారదులు అని నియోజక వర్గం స్థాయిలో పనిచేస్తున్న "యంగ్ ప్రొఫెషనల్స్" ను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, యంగ్ ప్రొఫెషనల్స్ తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర వహించాలన్నారు. "ఉన్నత విద్యార్హత కలిగి యంగ్ ప్రొఫెషనల్స్ గా చేరారని, మీ విజ్ఞానం వృథా కాకుండా సమాజ హితానికి దోహదం కావాలని" పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నియోజక వర్గ స్థాయిలో కార్యాలయాలను ముఖ్య మంత్రి ఏర్పాటు చేశారన్నారు. ఈ వ్యవస్థను విజయవంతం చేయడంలో ధృడ సంకల్పంతో పని చేయాలని కోరారు. నియోజక వర్గాల స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని దానిపట్ల క్షుణ్ణంగా అవగాహన పొందాలని సూచించారు. నియోజక వర్గంలో క్షేత్ర స్థాయిలో ప్రతి అంశం పట్ల సంపూర్ణ



అవగాహన అవసరం అన్నారు. మీడియాలో వస్తున్న సానుకూల, వ్యతిరేక వార్తలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకోవాలని తద్వారా అవగాహన పెంపొందుతుందని చెప్పారు. నియోజక వర్గంలో అభివృద్ధికి అవకాశం ఉన్న రంగాలను గుర్తించాలని, వాటి పురోగతికి అవసరమగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రాథమిక, సెకండరీ, సేవా రంగాల్లో ఉన్న అన్ని అవకాశాలు ఉపయోగించుకొని నియోజకవర్గం అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన కార్యక్రమాలు (ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ లు) - ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) తదితర అంశాల అమలులో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఆ ప్రాంతాల్లో చేపడుతున్న ప్రాజెక్టులు, ఇతర అంశాల పట్ల స్పష్టమైన అవగాహన పొంది సూచనలు అందించే స్థాయిలో ఉండాలని ప్రేరణ కల్పించారు. నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, శాసన సభ్యులుతో చక్కటి సమన్వయం చేసుకోవాలని తద్వారా ప్రతి అంశానికి మంచి విశ్లేషణ చేయవచ్చుని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి సూచికలు, లక్ష్యాల సాధనలో దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.



# నెల్లూరు మెడికల్ కళాశాలలో నంద్యాలకు చెందిన విద్యార్థిని ఆత్మహత్య

## పోలీసులకు సమాచారం అందించిన అధికారులు

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శుక్రవారం ,5-9-2025

# రాష్ట్రంలో మరో కొత్త పథకానికి కూటమి ప్రభుత్వ శ్రీకారం

- ఆటో డ్రైవర్ సేవలో... పథకాన్ని రేపు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు
- సభకు హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



**అమరావతి, అక్టోబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం....ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు.

### 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ది

సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది.

### హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ది

వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగింది.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## పెట్టుబడులు తగ్గాలి...

# లాభదాయకత పెరగాలి



**గుంటూరు, అక్టోబరు 3లక్ష్యం ప్రతినిది** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు తగ్గాలని, రైతులకు లాభదాయకత పెరగాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాథమిక రంగాల శాఖలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల శాఖలు నూతన ఆవిష్కరణలు దిశగా అడుగులు వేస్తూ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో లాభదాయకత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక రంగాల్లో ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించాలని సూచించారు. ఏ అంశాన్ని సాధారణంగా తీసుకోరాదని, భవిష్యత్తులో అవసరాలను ముందుగా గుర్తించాలని స్పష్టం చేశారు. శాఖలకు సంబంధించి సమయానుసారం పురోగతి తెలియజేయాలని ఆదేశించారు. పంటల విధానం (క్రాప్ పాటర్న్) మ్యాపింగ్ ను తయారు చేయాలని ఆదేశించారు. ఉత్తమ విధానాలను డాక్యుమెంట్ చేయాలని అన్నారు. స్థూల విలువ ఆధారిత పెంపుకు అవకాశాలు పెంపుదలకు కృషి చేయాలని ఆదేశించారు.

# మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు..



**మంగళగిరి అక్టోబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఉండవల్లిలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నివాసంలో శుక్రవారం ఇటీవల నూతనంగా నియమితులైన రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, తన కుటుంబ సభ్యులతో మంత్రి లోకేష్ ను కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడారు. పార్టీలో తన సీనియార్టీని గుర్తించి నామినేట్ పదవి ఇచ్చిన మంత్రి నారా లోకేష్ ను కుటుంబ సభ్యులతో కలసి వెళ్లి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. పార్టీలో అందరిని కలుపుకొని వెళ్లి మైనారిటీస్, నియోజకవర్గం, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి లోకేష్ సూచించారని ఆయన అన్నారు. మంత్రి లోకేష్ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. ఎండీ రఫీ, నజీర్, జావీద్, ఆరిఫ్, షరీఫ్, మంత్రి లోకేష్ ను కలసిన వారిలో ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

- రెస్టారెంట్లలో ఆహారం ఎంత శుభ్రం!
- వాసన వెదజల్లే ఆహారాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా వైనం.
- మంగళగిరి వైపు కన్నెత్తి చూడని ఫుడ్ సేఫ్టీ అధికారులు

**మంగళగిరి అక్టోబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** మంగళగిరి రెస్టారెంట్లు, తినుబండారాల స్టాల్స్, నూడిల్స్ విక్రయ కేంద్రాలు, హెూటల్స్ ఇలా దాదాపు అనేక చోట్ల మంగళగిరిలో నిల్వ ఉన్న ఆహార పదార్థాలను ప్రజలకు అంట గడుతున్నారు. ఓ పక్క వర్షాకాలం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో ఇటీవల మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించాలని హెూటళ్ల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ ఏ మాత్రం లెక్క లేకుండా వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 2 విజయదశమి నాడు గురువారం మంగళగిరి కి చెందిన కంటే విజయ్ ఎన్నారై వద్ద గల మిశ్రా డాబా హెూటల్ కు వెళ్ళాడు. కాజూ ఫ్రైడ్ రైస్ పార్సిల్ చేయించుకొని రూ. 250 చెల్లించాడు. ఇంటికి వెళ్లి ఓపెన్ చేస్తే దుర్వాసన వెదజల్లడంతో తిరిగి డాబా హెూటల్ కు వెళ్ళి ఇదేమిటి నిల్వ ఉన్న ఆహారాన్ని ఇచ్చారు. అని నిలదీశాడు. తమ ఆహారంలో ఎటువంటి లోపం లేదని డాబా యజమాని బుకాయించాడని విజయ్ తెలిపారు. డబ్బులు రిటన్ ఇస్తున్నప్పటికీ వద్దని వచ్చేసానని తెలిపాడు. జరిగిన విషయాన్ని వాట్సప్ స్టేటస్ ద్వారా బాధితుడు బహిర్గతం చేశాడు. ఇది మచ్చుకు ఓ నిదర్శనం మాత్రమే. మంగళగిరిలో ఇటీవల అనేక రెస్టారెంట్లు హెూటల్లు ఏర్పాటు అవుతున్నాయి. ప్రజల నుండి వసూలు చేస్తున్న సొమ్ముకు తగినట్లుగా ఆహారంలో నాణ్యత శుచి,శుభ్రత ఉండటం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ఆటోనగర్ పరిధి గౌతమ బుద్ధ రోడ్డుపై ఉన్నటువంటి విక్రయ కేంద్రాల్లో న్యూడిల్స్ నందు మట్టి, ఇసుక దర్శనమిస్తోందని పలువురు వాపోతున్నారు. కొద్ది సంవత్సరాల క్రితం ఇదే ప్రాంతంలో ఏపీఐఐసీకి వెళ్లే కూడలిలో ఓ రెస్టారెంట్ ను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నిల్వ ఉన్న మాంసాహారాన్ని కాలువలో పడి వేశారు. ఆ ఆహారాన్ని టెస్టింగ్ నిమిత్తం పంపిస్తున్నామని రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. రిపోర్టు ఏమైందో తెలియదు చర్యలు తీసుకుంది లేదు. గౌతమ బుద్ధ రోడ్డుపై బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ హెూటల్, బేకరీ, కర్రీ పాయింట్, పాత గ్యాస్ కంపెనీ ఎదురుగా ఉన్న హెూటల్ నందు లభ్యమయ్యే ఆహార నాణ్యత పై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.




### పర్యవేక్షణ ఏది?

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో హెూటళ్లు రెస్టారెంట్లు నందు ప్రజలకు విక్రయించే ఆహార కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లోపించింది. అప్పుడప్పుడు పర్యవేక్షణ తూతూ మంత్రంగా ముగించేసి వెళ్లిపోతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. రెస్టారెంట్లలో కేవలం సానిటేషన్ వరకు మాత్రమే తాము పర్యవేక్షించే బాధ్యత ఉందని ఆహార నాణ్యత ఫుడ్ సేఫ్టీ అధికారులు చూడాలని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోకపోవడం వలన ప్రజలకు ఆహారం అందించే విషయంలో నాణ్యత ప్రమాణాలు ఏ మాత్రం పాటించటం లేదన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతుంది. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మంగళగిరి కి ఓ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ను నియమించడంతోపాటు నిబంధనలను ఉల్లంఘించే హెూటళ్ల యజమానులపై చర్యలు తీసుకుని ఇటువంటి జరక్కుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉత్తమ స్వచ్ఛ హాస్పిటల్ గా

## ఇందిరానగర్ యూపీహెచ్సీ...




**మంగళగిరి అక్టోబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):** ప్రభుత్వం వివిధ కేటగిరీలలో ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర- 2025 అవార్డులకు మంగళగిరి ఎల్బీనగర్ సచివాలయం పరిధిలోని గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ జిల్లాస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ హాస్పిటల్ గా ఎంపికయింది. ప్రభుత్వం గురువారం ప్రకటించిన జిల్లా, రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జాబితాలో ఇందిరానగర్ యూపీహెచ్సీ జిల్లాస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ హాస్పిటల్ గా స్థానం సంపాదించుకుంది. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడుతూ హెల్త్ సెంటర్ జిల్లాలో ఉత్తమ స్వచ్ఛ హాస్పటల్ గా ఎంపిక అవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, ఎన్పీసీడీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో హాస్పటల్లో మరింత పరిశుభ్రంగా ఉండటానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# భారీ వర్షాలకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

## దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి
## పంటనష్టం అంచనా వేయండి
## ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబరు 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):** ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ ను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరద ప్రవాహాలపై ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరయ్యారు. ప్రస్తుతం ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గొట్టా బ్యారేజి, తోటపల్లి బ్యారేజీ పరిధిలో భారీ ఎత్తున వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఒడిశాలోని వేర్వేరు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వంశధార నదికి 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా మురీడు జిల్లాల్లో నలుగురు మృతి చెందినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఒకరు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రస్తుతానికి వర్షం లేదని... అయినా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ఆయా నదుల్లో వరద ఉందని అధికారులు సీఎంకు వివరించారు. వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్తును వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని సీఎం సూచించారు. వరద కారణంగా నీట మునిగిన పంటను కూడా లెక్కించి పంట నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. అదే సమయంలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు గానూ రిజర్వాయర్లను నీటితో నింపాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# నేత్రపర్వంగా ముగిసిన శ్రీ దేవి శరన్నవ రాత్రోత్సవాలు



**గుంటూరు అక్టోబర్ 3 లక్ష్యం ప్రతినిధి** జిల్లాలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు నిన్నటితో వైభవంగా ముగిసాయి. గత నెల 22 నుండి ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 2తో ముగిశాయి. శుక్రవారం పలు దేవాలయాల్లో అన్నదాన ప్రసాద వితరణ జరిగింది. కొన్నిచోట్ల రేపు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నగరంలోని శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారు దేవస్థానాల్లోనూ, సంపుతునగర్ ,కొత్తపేట, లక్ష్మీపురం, గుజ్జనగుండ్ల, ఎస్వీఎన్ కాలనీ, స్తంభాల గారు, నెహ్రూ నగర్ ,పాత గుంటూరు దగ్గర ప్రాంతాల్లోనూ ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. కోబాల్ట్ పేట లో శ్రీ తాళ్ల వెంకటేష్ యాదవ్ సౌజన్యంతో శ్రీదేవి నవరోత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ ప్రతినిధులు సిహెచ్ మన్నేయ్య ,ఎలమంద ,బుజ్జి, అంకాల ,మహేంద్ర, శ్రీనివాసరావు, రవి ,బుజ్జి తదితరుల ఆధ్వర్యంలో దేవి ఉత్సవాలు భక్త రంజకంగా సాగాయి .శుక్రవారం అన్నదాన ప్రసాద వితరణ జరిగింది. శనివారం నిమజ్జన పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. యావత్ భక్తులు పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు పొంది సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# గోపు గ్రాండ్ నూతన కళ్యాణ మండపం ప్రారంభం

**తాడేపల్లి,లక్ష్మణ్ న్యూస్**

2000 వరకు కెపాసిటీ 200 కార్లు పార్కింగ్ సౌకర్యం మిడిల్ క్లాస్ కి చేరువలో రేట్లు – గోపు నాగ రాజేష్ అమరావతి రాజధాని ముఖద్వారం ఆయన తాడేపల్లిలో ఫంక్షన్కో, పేరంటానికో వస్తే.. ట్రాఫిక్ వలయంలో ఇరుక్కున్నట్లే... ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో.. కళ్యాణ మండపాలలో అయితే.. పార్కింగ్ సమస్య... విశాలమైన పార్కింగ్తో కూడిన కళ్యాణ మండపాలు బహు అరుదుగా ఉంటాయి.. ఒకవేళ ఉన్నా రేట్లు ఆకాశాన్ని తాకుతాయి.. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి డిజిపి ఆఫీస్ సమీపాన గోపు గ్రాండ్ నూతన కళ్యాణమండపం ప్రారంభోత్సవం ఘనంగా గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపు గ్రాండ్ నూతన కళ్యాణమండపం అధినేత గోపు నాగ రాజేష్ మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో వివాహ వేడుకలకు శుభకార్యాలకు గోపు గ్రాండ్ కళ్యాణ మండపం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1000 నుంచి 2000 మంది వరకు హాజరయ్య ఫంక్షన్సు తన కళ్యాణ మండపంలో జరుపుకోవచ్చని 200 కి పైగా కారు పార్కింగ్ సౌకర్యం కూడా ఉందని.. ప్రజలకు ముఖ్యంగా మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే విధంగా రేట్లు ఉంటాయని.. పేర్కొన్నారు. డిజిపి ఆఫీస్ కి సమీపాన ఈ కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని.. తమ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజేష్ కోరారు. అటు మంగళగిరి,తాడేపల్లి వారికి అందుబాటులో హైవేకి అనుకొని కళ్యాణ మండపం ఉండటం మరో విశేషం ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జొన్న రాజేష్, వైసిపి నాయకులు బుర్ర ముక్కు వేణు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణ శెట్టి, రొటేరియన్స్ రామ కృష్ణ శెట్టి, మున్నంగి వివేకానంద రెడ్డి,రావూరి రమేష్ బాబు,చంద్ర ఓబుళరెడ్డి ఉండేల,జొన్న కిషోర్,జెట్టి శ్రావణి,కొండేపాటి నరేంద్ర,జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బొంతు అప్పి రెడ్డి,గోపాలం శివ,బుల్లి కోటేశ్వరరావు,కేశవరావు శెట్టి బుర్రముక్కు శ్రీనివాస్ రెడ్డి,సూరిశెట్టి సూర్య, నారాయణ రావు,కొడాలి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.














# ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం



**నెల్లూరు అక్టోబర్ 03 ( లక్ష్యం ప్రతినిధి )** జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ధి వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్ధిదారులు, ఆర్థిక ప్రయోజనం రేపే ఆటో డ్రైవర్ల అకౌంట్లలో నగదు జమ రేపు ఉదయం 9 గంటలకు రిలయన్స్ రోడ్డు కూడలి నుంచి ముత్తుకూరు ఎంపీడీఓ కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లందరూ పాల్గొనాలని పిలుపు ముత్తుకూరులో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్లు అందించబోతున్నారు వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారు అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు ఇవ్వబోతున్నాం లబ్ధిదారుల సంఖ్య పెరగడంతో పాటు లబ్ధి జరిగే మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం పెంచింది రాష్ట్ర వ్యాప్తంగా 3.11 కోట్ల మంది ఆటో డ్రైవర్లకు రూ.460 కోట్ల మేర ప్రయోజనం చేకూరబోతోంది ఆటో డ్రైవర్ సోదరులందరికీ నా అభినందనలు

# దసరా రోజు 2000 మందికి ప్రసాదాల పంపిణీ




**తాడేపల్లి,లక్ష్మి న్యూస్**

OG కి మించి విజయాలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చేకూరాలి ు జనసేన నేత జొన్న రాజేష్ దసరా రోజు ప్రకాశం బ్యారేజ్ వద్దకు వచ్చే వేలాది భక్తులకు నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచన మేరకు 19వ వార్డు ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు జొన్న రాజేష్ మాట్లాడుతూ APMSIDC ఛైర్మెన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అప్పుడు చిల్లపల్లి శ్రీనివాసరావు OG సంబరాలు సేవమార్గంలో జరుపుకోవాలని సూచించారాని.. ఈ నేపథ్యంలో యువనేత వీరిశెట్టి వెంకటేశ్వర రావు అమ్మ వారి భక్తుల ఆకలి తీర్చే కార్యక్రమం చెప్పట్టటం హర్షనీయం అన్నారు. తాడేపల్లి టౌన్ అధ్యక్షులు అంబటి తిరుపతి రావు, రాష్ట్ర ఐ టి విభాగం కో ఆర్డినేటర్ చవ్వకుల కోటేష్ బాబు,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు,గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, కాపు పెద్దలు తోట సాంబశివరావు, చందు భావన్నారాయణ వీరిశెట్టి ని అభినందినిస్తూ జనసేన అధినేత శ్రీ కొణిదెల పవన్కళ్యాణ్ గారు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ భక్తులకు ప్రసాదలను కె యల్ రావు కాలనీ జనసేన జండా దిమ్మ వద్ద భక్తులకు ప్రసాదాలను తమ చేతులతో అందచేశారు. ఈ కార్యక్రమం లో జనసేన 21 వ వార్డు అధ్యక్షులు చక్రి గారు తెలుగు దేశం పార్టీ 19 వ వార్డు చల్ల రంగయ్య గారు తెలుగు దేశం నాయకులు భాస్కర్ రావు గారు జనసైనికులు మరియు వీరామహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబ్బాయ్ చిల్లీ పన్నీర్ ఓ ప్లేటు ఇవ్వవయ్యా



**లక్ష్యం న్యూస్**

ఈయన ఏదో ప్రోగ్రాం కి పోయినట్లు లేదు విజయవాడలో సాయంత్రం పూట స్నేహితులతో కలిసి సరదాగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కి పోయినట్లు ఉందిసౌమ్య రామ్మా,రండయ్యా అందరు నా ప్లేట్లో తలా ఓ ముక్క తీసుకోండయ్య. దసరా నాడు సరదాగా గడిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

# ఆంధ్రప్రదేశ్ లయన్స్ సేవ యజ్ఞం

**లక్ష్యం న్యూస్**




"లో భాగంగా జిల్లా గవర్నర్ లయన్ VVPS ఆంజనేయులు నాయకత్వంలో 100 రోజులపాటు 107 లయన్స్ క్లబ్ లను సందర్శిస్తూ అందులో భాగంగా ఈరోజు నందిగామలో కాకతీయ అపోలో విద్యాసంస్థలందు... మాక్స్ విజన్ . కంటి హాస్పటల్ వారిచే విద్యార్థులకు కంటి పరీక్షలు.. మరియు ప్రముఖ.. Line మేంబర్ కోటి రెడ్డి ..9,10 తరగతుల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మోటివేషన్ తరగతులు తీసుకోవడం జరిగింది..Ln. కోటిరెడ్డి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ... కాకతీయ అపోలో విద్యాసంస్థలు 40 వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా... శుభాకాంక్షలు చెబుతూ.. గత 40 సంవత్సరాల నుంచి చదివిన విద్యార్థులు ప్రపంచంలో వివిధ దేశాలలో స్థిరపడి ఉన్నారని.. ఎన్నో ఉన్నతమైన శిఖరాల అందుకున్నారని ఆయన గుర్తు చేశారు ఇంకా ఈ విద్యా సంస్థ మునుముందు ఎన్నో ఘన విజయాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, కాపా భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు నందిగామ లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొనడం జరిగిందిద.

# టెన్నిస్ కోర్టును ఏర్పాటు చేయడం గర్వించాల్సిన విషయం.ప్రత్తిపాటి పుల్లారావు.



**చిలకలూరిపేట అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్**

క్రీడాకారుల సౌలభ్యం కోసం రాష్ట్రంలో రెండో సింథటిక్ టెన్నిస్ కోర్టును చిలకలూరిపేటలో ఏర్పాటు చేయడం గర్వించాల్సిన విషయమని, క్రీడల్ని ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. స్థానిక సీ.ఆర్ క్లబ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ఆయన గురువారం ప్రారంభించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారుల్ని తయారుచేయడంలో వారికి అవసరమైన వసతులు కల్పించడంలో సీ.ఆర్ క్లబ్ ఎప్పటినుంచో పనిచేస్తోందన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, క్లబ్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, చెరుకూరి కాంతారావు, సాధినేని హనుమంతరావు, మక్కెన నరసింహారావు, మద్దుమాల రవి, పిల్లి కోటేశ్వరరావు, పంగులూరి వెంగళరాయుడు, డాక్టర్ వంశీకృష్ణ తదితరులున్నారు.

# నరసరావుపేటలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్






**– అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీ పడాలి**
**– సూపర్ GST సూపర్ సేవింగ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, అక్టోబర్ 3 (లక్ష్యం న్యూస్)::**

అభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో 'వర్క్‌షాప్ ఆన్ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రామ్' విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 'సూపర్ GST సూపర్ సేవింగ్స్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం MSME ల అభివృద్ధికి దోహదపడేలా రూపొందించబడింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ MSME ల అభివృద్ధిలో నిర్లక్ష్యం దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా మారుతోందని, అమెరికా, రష్యా వంటి అభివృద్ధి చెందిన దేశాల నుండి మనం కీలక పాఠాలు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఆహారం లేక ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాలు అనతి కాలంలోనే అభివృద్ధి చెందాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, MSME యజమానులు, అధికారులు పాల్గొన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సులభతలు, GST సేవింగ్స్ గురించి వివరణాత్మక చర్చ జరిగింది. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రసంగిస్తూ "MSMEలు దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభం. కానీ, క్షేత్రస్థాయిలో చిన్న వ్యాపారులకు రుణ సహాయం, అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్లక్ష్యం ఉంది. ఇది MSME లను 'నేల విడిచి సాగు' చేస్తున్నట్లుగా ఉంది . భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో రాజకీయ నాయకులతో పాటు అధికారులు కూడా చట్ట శుద్ధితో పని చేయాలి అని అన్నారు. అమెరికా, రష్యా వంటి దేశాలు MSMEలకు (SMEs అని అక్కడ పిలుస్తారు) అందిస్తున్న మద్దతును ఉదాహరణగా చెప్పారు. అమెరికాలో SMEs ఆర్థిక వ్యవస్థలో 99% భాగస్వాములు, మొత్తం ఉద్యోగాలలో 47% సృష్టిస్తాయి. వరల్డ్ బ్యాంక్ మద్దతుతో SMEs కు ఫైనాన్సింగ్, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి, ఇది వారి ప్రొడక్టివిటీని పెంచుతుంది. రష్యాలో 6 మిలియన్‌కు పైగా SMEs ఉన్నాయి, మరియు ప్రభుత్వం 'వన్-స్టాప్ షాప్' సర్వీస్‌లు, కాన్సెషనల్ లెండింగ్ ప్రోగ్రామ్‌లు ద్వారా మద్దతు ఇస్తోంది. 2025లో రష్యన్ ప్రభుత్వం SMEs కు ఎక్స్చేంజ్ లిస్టింగ్ ఖర్చులకు 15 మిలియన్ రూబుల్స్ వరకు సబ్సిడీలు ఆమోదించింది. "ఈ దేశాలు చిన్న వ్యాపారులకు సులభమైన రుణాలు, ఆవిష్కరణలు ప్రోత్సహిస్తూ ఆర్థిక వృద్ధిని సాధిస్తున్నాయి. మనం కూడా ఇలాంటి మోడల్స్‌ను అనుసరించి, MSME లను బలోపేతం చేయాలి" అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం MSME లకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసి, GST సేవింగ్స్ గురించి అవగాహన కల్పించింది. స్థానికులు ఈ బ్రోచర్‌ను స్వాగతించుతూ, ప్రభుత్వ మద్దతు మరింత పెరగాలని కోరారు.

# నరసరావుపేటలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా మహోత్సవం

## ఆధ్యాత్మిక ఉత్సాహంలో పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట అక్టోబర్ 3 (లక్ష్యం న్యూస్)::**

ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావుపేట పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవ మహోత్సవం మరియు రథోత్సవం భక్తుల మధ్య ఎంతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందారు. వైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు మరియు ఉమ్మడి కూటమి నేతలు కూడా ఈ ఉత్సవంలో సమకూరి, భక్తి భావనలను పంచుకున్నారు. దసరా మహోత్సవం సందర్భంగా జరిగిన ఊరేగింపు (రథోత్సవం) భక్తుల సమక్షంలో అత్యంత ఉత్సాహవంతంగా నిర్వహించబడింది. అమ్మవారి రథం పట్టణ వీధుల్లో ప్రదక్షిణ చేస్తుండగా, భక్తులు జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. డాక్టర్ అరవింద బాబు ఈ తిరుణాల వాతావరణాన్ని సందర్శించి, అమ్మవారి దర్శనం చేసుకుని, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులు సమాజంలో శాంతి, సమృద్ధిని తెస్తాయి" అని అన్నారు. వైశ్య సమాజ ప్రముఖులు ఈ ఉత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి కూటమి నేతలు కూడా పాల్గొని, భక్తి మార్గంలో ఐక్యతను ప్రదర్శించారు. ఈ మహోత్సవం ద్వారా పట్టణంలో ఆధ్యాత్మిక జాగృతి పెరిగిందని, భక్తులు అమ్మవారి కృపతో కొత్త ఉత్తేజాన్ని పొందారని స్థానికులు తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైశ్య సమాజానికి ప్రత్యేక ఆధ్యాత్మిక పండుగగా నిలుస్తాయి. ఈ సంవత్సరం కూడా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని, అమ్మవారి అనుగ్రహాన్ని కోరుకున్నారు.



## మహాత్ముని ఆశయ సాధనే లక్ష్యంగా

# ముఖ్యమంత్రి చంద్రబాబు పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు : ప్రత్తిపాటి

**-గత పాలకుల్లా కక్ష సాధింపులు.. వేధింపులకు లేకుండా..కూటమిప్రభుత్వం గాంధేయ మార్గంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తోంది : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్**

మహాత్ముని ఆశయ సాధనే లక్ష్యంగా ఆయన నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఆయన చూపిన మార్గంలో కూటమిప్రభుత్వం పేదలసేవలో తరిస్తోందని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సి.ఆర్. క్లబ్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం, ఎన్.ఆర్.టీ కూడలిలోని గాంధీ విగ్రహానికి ప్రత్తిపాటి గురువారం ఘన నివాళులు అర్పించి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్రంకోసం గాంధీ మహాత్ముడు చేసిన త్యాగం, సాగించిన పోరాటం ఎప్పటికీ మరువలేనివని, ఆ మహనీయుడు బోధనల్లోని సత్యాన్ని నేటియువత గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. క్షణికావేశంతో తీసుకునే నిర్ణయాలు, చేపట్టే పనులు ఎప్పటికీ సత్ఫలితాలు ఇవ్వవనే నిజాన్ని యువతరం గ్రహించాలన్నారు. గాంధీ ఆశయ సాధనే లక్ష్యంగా పేదరికాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో సాగుతున్న కూటమిప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా మద్ధతుగా నిలవాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి



మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మక్కెన నరసింహారావు, బత్తినేని శ్రీనివాసరావు, బంగారు బాబు, కనమర్లపూడి రమేష్ తదితరులున్నారు.

# గాంధీ జయంతి నాడు మా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కు అరుదైన గౌరవం



**డా. స్వర్ణ నాగరాజు కి మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్‌మెంట్ అవార్డు.**

**నరసరావుపేట అక్టోబర్ 03 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలో ఉత్తమ సామాజిక సేవలు అందిస్తున్న మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వర్ణ నాగరాజు కి అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి నాడు త్రేతాయుగ్ ఫౌండేషన్ వారు మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్ మెంట్ అవార్డుని ప్రధానం చేశారు. అత్యుత్తమ అంకితభావంతో అచంచల నిబద్ధత సామాజిక సేవ




రంగంలో విశేష కృషి చేసుకుంటూ నిత్యం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు మరియు అవసరమైన వారికి రక్తదాన కార్యక్రమాలు ఇవే కాక నిస్వార్ధమైన అంకిత భావంతో సేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రస్తుత సమాజంలో యువతకు ఆదర్శంగా నిలుస్తు ఉన్నటువంటి డా. స్వర్ణ నాగరాజుకి మహాత్మా గాంధీ జయంతి నాడు మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డుని ప్రధానం చేస్తున్నట్లు త్రేతయూగ్ ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞాత్ సింగ్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

**అందరూ సహకారాలు అందించబట్టే నిస్వార్ధంగా సేవ చేయగలుగుతున్నాను :- డా. స్వర్ణ నాగరాజు.**

నిస్వార్ధంగా ఎటువంటి లాభపేక్ష లేకుండా సేవా కార్యక్రమాలు చేస్తున్నామంటే అది కేవలం దాతలు సహకారం ఉండబట్టే మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నామని నిత్యం పేదలకు అనురాధ కార్యక్రమాలు కానీ ఇతర రక్తదాన కార్యక్రమాలు ఇంకా ఇతర కార్యక్రమాలు చేస్తున్నామంటే నా ఒక్కరి తోనే కాదని మా ఛారిటబుల్ ట్రస్ట్ టీం ద్వారా వారి యొక్క సేవ సహకారాలు ఉండబట్టే ఈ యొక్క సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సేవా కార్యక్రమంలో నాతో సహకరిస్తున్న మాఛారిటబుల్ ట్రస్టు టీం సభ్యులకు అలానే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాని అలానే రాబోవు రోజుల్లో కూడా మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా త్రేత ఫౌండేషన్ వారు నిత్యం మేము చేస్తున్న కార్యక్రమాలను వారు చూస్తూ మమ్మల్ని సమాజంలో అభివృద్ధి పథంలో ముందుకి నడిపించడానికి ఆసక్తిగా ఇంకా పనిచేయడానికి మమ్మల్ని గుర్తిస్తూ మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవార్డ్ లు ప్రధానం చేయడం చాలా సంతోషకరం గా ఉందని డా. స్వర్ణ నాగరాజు తెలిపారు.

# నరసరావుపేట లో బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం






**నరసరావుపేట అక్టోబర్ 03 (లక్ష్యం న్యూస్)::** ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేటలో పెద్ద చెరువు జాన్పాడు జండా దర్గా దగ్గర బీసీ సంక్షేమ సంఘం, పల్నాడు జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు మరియు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నలశ్రీను వహించగా, ఈ సమావేశంలో కేశన శంకర్ రావు మాట్లాడుతూ సంఘ నిర్మాణ పటిష్టత బీసీల డిమాండ్ల సాధనే లక్ష్యం బీసీల హక్కుల సాధన లక్ష్యాలతో ఉద్యమించాలని, రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు,ఒకపక్క విజయదశమి సందర్భంగా కనకదుర్గమ్మ ఆశీర్వాదాలు పొందేలా, మరోపక్క మహాత్మా గాంధీ సత్యం శాంతి అహింస మార్గాలను అనుసరించేలా,దసరా రోజునే గాంధీ జయంతి వచ్చిన సందర్భంగా జిల్లా కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. పల్నాడు జిల్లాలోని అన్ని స్థాయిలలో సంఘ నిర్మాణం పూర్తి చేసి,గ్రామ గ్రామాన బీసీ జెండాలు ఎగిరేలా సంఘం ఏజెండాను ప్రతి ఒక్క బీసీ గుండెకు చేర్చేలా కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని బీసీ కులాల ప్రజలను ఐక్యం చేసి, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గల్లి నుండి ఢిల్లీ వరకు బీసీల రాజ్యాంగబద్ధ రక్షణల కోసం,అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించామన్నారు. జాతీయస్థాయిలో ఓబీసీ సంఘాల పోరాట ఫలితంగా జనగణనతో పాటే కులగణనకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ఆ మేరకు విజయం సాధించామన్నారు. ఇంకా జాతీయస్థాయిలో అపరిష్కృతంగా ఉన్న చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్లు,మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళకు సబ్ కోటా, ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ,బీసీ సబ్ ప్లాన్ మేరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు ల అంశాలపై ఉద్యమిస్తూనే ఉన్నామన్నారు. రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాలైన బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, చట్టసభలలో స్థానిక సంస్థలలో బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో సమగ్ర కుల గణన జరిపి, రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ఏబిసిడిఈ గా వర్గీకరించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వానికి శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు రాష్ట్ర బాబు మాట్లాడుతూ బీసీ లంతా ఏకతాటిపై ఉండాలని ఐకమత్యం ద్వారా రాజ్యాధికారం పొందాలని రాజ్యాధికారం ద్వారా విద్యా ఉద్యోగ ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని, నియోజకవర్గంలో ప్రజా సమస్యల తో పాటు బీసీ కుల సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని త్వరలో బీసీ భవన్ ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు వెళ్లాలని మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో కపిలవాయి విజయకుమార్ మాజీ చైర్పర్సన్ నాగసర్ప బిజెపి నాయకులు రంగశెట్టి రామకృష్ణ, వాగ్దేవి విద్యాసంస్థల అధినేత రాయల శ్రీనివాసరావు, ఎడ్యుకేర్ విద్యసంస్థ అధినేత ప్రసాద్ ,రాష్ట్ర టిడిపి సీనియర్



నాయకులు కొల్లి బ్రహ్మయ్య న్యాయవాదులు జి పి, సీతారామయ్య, పి పి గుండాల సురేష్ బాబు, 15వ వార్డుమాజీ కౌన్సిలర్ జ్యోతి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యామా మురళి, నరసరావుపేట మండల అధ్యక్షులు నాగారపు గురూ ఆంజనేయులు, యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, ఫణిదం బోస్ బాబు, కృష్ణ బలిజ సంఘం నాయకులు అన్నం మస్తాన్రావు, గిరి, బీఎస్పీ నాయకులు బుదాల బాబురావు, తదితర బీసీ కుల సంఘ నాయకులు వ్యాపారవేత్తలు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని జయప్రదం చేసినారు.

# పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు





**నరసరావుపేట అక్టోబర్ 02 (లక్ష్యం న్యూస్)::** నరసరావుపేట పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో జాతిపిత మహాత్మా గాంధీ,మరియు మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి,ల జన్మ దిన వేడుకలు ఘనముగా జరిగినాయి, అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం వారి గురించి మాట్లాడుతూ స్వతంత్ర పోరాటము లో పాల్గొని అనేక త్యాగాలు చేసిన వారని ముఖ్యముగా మహాత్మా గాంధీ శాంతియుత మార్గములో స్వాత%శీ%త్రముని తెచ్చి ప్రపంచానికే ఆదర్శంగా నిలబడి దేశముకోసం మరణించిన గొప్ప వ్యక్తి ఆనీ వారి అడుగుజాడలలో నడిచి మనము మరొక్క సారి గాంధీజీ స్ఫూర్తి తో పోరాటము చేసి దేశములో రాహుల్ గాంధీ నాయకత్వములో ఏపీ లో షర్మిలమ్మ నాయకత్వములో కాంగ్రెస్ పార్టీ నీ ముందుకి నడిపించి బీజేపీ ని బంగాళఖాతంలో కలిపి వేయాలని అన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.ఎం.భాష, సీదా కృష్ణ,ఇమాన్యూల్, ఆర్.శ్రీను,నాగూరు, బ్రహ్మయ్యా మొదలగు వారు పాల్గొనినారు.

# స్త్రీ శక్తి పథకంతో ఆర్టీసీకి, ప్రభుత్వానికి మంచిపేరు : ప్రత్తిపాటి

- ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఆర్టీసీ సిబ్బందిఓర్పు, సంయమనంతో వ్యవహరించాలి.
- ఆర్టీసీ సిబ్బంది న్యాయమైన హక్కుల్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది.
- స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఏపీ.టీ.టీ.డీ కార్మికపరిషత్ జెండా ఆవిష్కరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగిందని, స్త్రీ శక్తి పథకాన్ని ఆడబిడ్డలు సద్వినియోగం చేసుకోవడం వల్ల ఆర్టీసికి, ప్రభుత్వానికి మంచిపేరు వస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అదే సిబ్బంది.. ఆదే నిర్వహణతో గతంలో 66 శాతం ఉండే ఆక్యుపెన్సీ నేడు 95 శాతానికి చేరిందని, దీనివెనుక సిబ్బంది కష్టం ఎంతో ఉందని ప్రత్తిపాటి చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది న్యాయమైన హక్కుల్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. గురువారం ఆయన స్థానిక ఏపీ.ఎస్.ఆర్.టీ.సీ బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటైన ఏపీ.పీ.టీ.డీ (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్) కార్మిక పరిషత్ విభాగాన్ని ప్రారంభించి, కార్మిక విభాగం జెండాను ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాసేవలో భాగమైన ఆర్టీసీ వ్యవస్థను గతపాలకులు నిర్లక్ష్యం చేశారని, సిబ్బంది న్యాయబద్ధమైన కోర్కెలను కూడా విస్మరించి వారికి తీవ్ర అన్యాయం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. స్త్రీశక్తి పథకం అమల్లో ఎదురయ్యే చిన్న చిన్న అడ్డంకుల్ని సిబ్బంది ఓర్పు, సంయమనంతో అధిగమించాలని, ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అదనంగా కొత్తబస్సుల్ని కొనుగోలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కార్మిక పరిషత్ ప్రెసిడెంట్ శేషగిరి రావు, జనరల్ సెక్రటరీ వై శ్రీనివాసరావు, టీ.యన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షులు అద్దంకి వర ప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్లు, వి.బాబురావు, థామస్, దాసు, సైదా అహమ్మద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధేయవాదం శాస్త్రీజీ మార్గం దేశానికి శ్రీరామరక్ష... కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ.

**చిలకలూరిపేట అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్**



శాంతి, అహింస సత్యాగ్రహం తో పాటు ప్రేమ మార్గం ఒక్కటే శాశ్వత విజయాన్ని ప్రసాదించ గలదని బోధించే గాంధేయ వాదం, నీతి, నిజాయితీ, నైతిక విలువలు కొనసాగింపు మాత్రమే ఆదర్శ సమాజాన్ని నిర్మించగలదనే శాస్త్రీజీ మార్గం భారతదేశానికి దిక్సూచి వంటివని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రిజీల జయంతి కార్యక్రమం నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఒక్క రక్తపు బొట్టు చిందించకుండా, ఒక్క ప్రాణమైన పోకుండా భారతదేశం నుండి మూట ముల్లె సర్దుకుని పోయేలా చేసిన గాంధేయవాదం ప్రస్తుతం మన దేశాన్ని పట్టిపీడిస్తున్న కులం మతం అవినీతి అరాచకం దౌర్జన్యాలను శాశ్వతంగా తరిమికొట్టగలదని అన్నారు. ప్రపంచ అధినేతలతో పొట్టివాడైనా గట్టివాడైన ప్రధాని అనిపించుకున్న లాల్ బహదూర్ శాస్త్రి నైతిక విలువలకు నిలువుటద్దం వంటి వారిని నీతి నిజాయితీలతో సుపరిపాలన అందించిన పరిపాలన దక్షుడని వేనోళ్ళ కొనియాడారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో దేశంలో హరిత విప్లవం తీసుకురావడంతో పాటు శత్రుదేశాలను సమర్థవంతంగా తిప్పి కొట్టగల శక్తి సామర్థ్యాలను తన పరిపాలన విధానంతో అందించిన దార్శనికుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని అన్నారు. అందుకే గాంధేయ వాదం, శాస్త్రీజీ మార్గం భారతదేశానికి దిక్సూచి వంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రెడ్డెం నర్సిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ రైతు విభాగం నాయకులు బొడ్డపాటి రామ కోటేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నసీరుద్దీన్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహా రావు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ మైనారిటీ నాయకులు షేక్ లాలు సలాం పట్టణ కాంగ్రెస్ భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు షేక్ బాషా నాదెండ్ల మండల కాంగ్రెస్ నాయకుడు అల్లం సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం,దాసరి శ్యామ్ బాబు బండారు కుమార్ జి.నాగేశ్వరరావు మహిళా ప్రతినిధులు ఎం అలేఖ్య, ఎస్ పావని ఎలిజబెత్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుగారి..

# నయా మోసం..

### నాటకాల రాయుడు.... కాలువ కబ్జా.... అటు ప్రభుత్వానికి, ఇటు దేవస్థానానికి కుచ్చు టోపీ పెట్టే యోచనలో ఇటుక బట్టి యజమాని....







**నాయుడుపేట అక్టోబర్ 03( లక్ష్యం ప్రతినిధి )** తిరుపతి జిల్లా నాయుడుపేటలో పసల గుర్రపు శెట్టి జూనియర్ కళాశాల వెనుక భాగంలో తుమ్మూరు రెవెన్యూకి సంబంధించిన సర్వే నెంబర్ 303, నాలుగు ఎకరాల కాలువ భూమి కబ్జా చేసిన షావుకారు..గతంలో బతుకు జీవనం కోసం ఈ భూమిని దళితులు సాగు చేసుకునేవారు... వారిని బెదిరింపులకు గురి చేసి ఆ స్థలాన్ని అగ్రకులానికి చెందిన వ్యక్తి హరిస్తున్నాడు.. అటు తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవసాయ భూములలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి వ్యక్తిగత స్వార్థంతో లక్షల గడుస్తున్నాడు...ఇటుక బట్టిలు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా నిర్మించుకొని నియంత లాగా వ్యవహరిస్తున్నాడు..నన్ను ఎవరు ఆపలేరు... అడ్డుకోలేరు అంటూ మున్సిపల్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతున్నాడు...ఈ తంతు ఏళ్ల తరబడి జరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు,రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారంపై స్పందించకపోవడం రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారుల బద్ధకానికి నిలువెత్తు నిదర్శనం లాగా కనిపిస్తోంది... అంటూ మండల ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు...మున్సిపాలిటీ,రెవెన్యూ అధికారులు స్పందించి ఇకనైనా కబ్జాదారుల కబంధహస్తాల నుంచి కాలువను కాపాడి ఇది ప్రభుత్వ స్థలం అని బోర్డు ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూద్దాం..**నాలుగు ఎకరాల కాలువ కబ్జా పూర్తి చరిత్ర ఆధారాలతో సహా ప్రజల ముందుకు త్వరలో...**

# అధికారులు మంత్రులు సమన్వయంతో

## ముందుకు వెళుతున్నారు







**కొల్లిపర అక్టోబర్ 03 (లక్ష్యం న్యూస్)** మండలంలోని తూములూరు గ్రామ శివారులో వరదనీటితో ముంపునకు గురైన పంట పొలాలను ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి భారీగా వస్తున్న వరద నీటి వల్ల కృష్ణానది పరివాహక ప్రాంత గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద తాకిడి ఎక్కువగా ఉన్నందువల్ల లంక గ్రామాల ప్రజలకు పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశారు. కావున లంక గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ప్రజలను కోరారు. రైతులు, చేపలు పట్టేవారు నీటిలోకి వెళ్లవద్దని నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు, మంత్రులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

# అగస్టేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే నసీర్

## కొలువుదీరిన నూతన కమిటీ



**గుంటూరు అక్టోబర్ మూడు లక్ష్యం ప్రతినిధి** పాత గుంటూరు శ్రీ అగస్టేశ్వర దేవస్థానం నూతన కమిటీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించింది. కమిటీ చైర్మన్ గాలి సతీష్ కుమార్, వైస్ చైర్మన్ సాధు రామకృష్ణ, డైరెక్టర్లు నాయక్ ,నాగవల్లిక, వరలక్ష్మి తదితరులతో కూడిన నూతన కమిటీ కొలువు తీరింది .ఎమ్మెల్యే నసీర్ హాజరై నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు .ఆలయ అభివృద్ధికి ,భక్తుల సౌకర్యాలకు నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. అనంతరం చైర్మన్ గాలి సతీష్, .వైస్ చైర్మన్ సాధు రామకృష్ణ తో పాటు నూతన డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు అంతకుముందు ఆయన మాట్లాడారు.శ్రీ అగస్టేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఆకాంక్షించారు. శుక్రవారం పాత గుంటూరు శ్రీ గంగ పార్వతి సమేత శ్రీ అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివార్లను దర్శించి హారతి స్వీకరించారు. అనంతరం ఆలయ పూజారి నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నజీర్ మాట్లాడారు. ఆగష్టేశ్వర స్వామి ఆలయం పురాతన కాలం నుండి ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రత్యేక పూజలు .అభిషేకాలు నిత్యం జరగడం అభినందనీయమన్నారు. స్వామివారి సేవలో అందరూ తరించాలని కోరారు.

# డ్రైవర్ల సంక్షేమం కోసం మరో ముందడుగు

## ఆటో డ్రైవర్ సేవలో పథకం ప్రారంభం.ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి.

**రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులు.**

**గత ప్రభుత్వంతో పోల్చితే 50% ఎక్కువ ఆర్థిక సహాయం**

**డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా రూ.436 కోట్లు జమ**

**రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు - గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం**

**భారీ గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుతో వాహనదారులకు ఉపశమనం**



**విజయవాడ అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్:**
రాష్ట్రంలో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో "ఆటో డ్రైవర్ సేవలో..." పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించబడనుంది.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సభ ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ జి.లక్ష్మిశా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఎరుబోతు రమణారావు తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం సాయంత్రం పర్యవేక్షించారు.

# చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు దేవుడు ఇచ్చిన వరం : ప్రత్తిపాటి





## - ప్రభుత్వ పనితీరు, పథకాలపై అక్కసుతో దుష్ప్రచారం చేస్తున్న రాజకీయ నిరుద్యోగులకు ప్రజలే బుద్ధి చెప్పాలి

## - 35 మంది లబ్ధిదారులకు 34 లక్షల విలువైన సీఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్**
కూటమి ప్రభుత్వం మంచి మానవతా దృక్పథంతో పేదలసేవకు పాటు పడుతోందని, చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి దేవుడు ఇచ్చిన వరమని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన తన నివాసంలో 35 మంది లబ్ధిదారులకు 34.34 లక్షల విలువైన సీఎమ్.ఆర్. ఎఫ్ చెక్కులు పంపిణీ అందించి మాట్లాడారు. ప్రజల్ని కంటికి రెప్పలా కాచే నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం మన అందరి అదృష్టమన్నారు. స్త్రీశక్తి పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు చంద్రన్న చేదోడుగా నిలుస్తున్నారన్నారు అర్హులైన ప్రతి డ్రైవర్/ యజమానికి రూ.15 వేల సాయం చేయాలన్న నిర్ణయం ముఖ్యమంత్రి గొప్ప మనసుకు నిదర్శనమని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోని 2.90 లక్షల మంది ఆటో/టాక్సీ వాలాలకు రేపే అసలైన దసరా పండుగ అన్నారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు తీవ్ర అన్యాయం చేసిందని, డీజిల్ ధరలు పెంచడం, రోడ్ .. గ్రీన్ టాక్స్ పెంపు వంటి భారాలతో ఇచ్చిన దానికి రెట్టింపు వసూలు చేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ నష్టపోకూడదు అన్నదే చంద్రబాబు ఆలోచన అని ప్రత్తిపాటి చెప్పారు. గత పాలకుల్లా మోసపూరిత సంక్షేమం... అబద్ధాల పాలన ఈ ప్రజాప్రభుత్వం చేయదు అన్నారు. తమకు, రాష్ట్రానికి మంచి జరగకుండా కుట్రలకు పాల్పడుతున్న రాజకీయ నిరుద్యోగులకు ప్రజలే గుర్తుండి పోయేలా బుద్ధి చెప్పాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి , షేక్ అజారుద్దీన్, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.

# సేవ పక్వాడ్ పక్షోత్స వాలలో భాగంగా

## గాంధీ జయంతి వేడుకలు..



**నాదెండ్ల అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్**
రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ సూచనలతో నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన నాదెండ్లలో "మహాత్మా గాంధీ విగ్రహానికి" ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి పూలమాలలు వేసినారు. ఈ కార్యక్రమలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్, సేవ పక్వాడ్ ఇంచార్జి తాటిపర్తి జయరామిరెడ్డి మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారిని శాంతియుతంగా పోరాడి స్వాతంత్రం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించినారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సవరణలో భాగంగా పేద మధ్యతరగతి వర్గాలకు మేలు చేయాలని 28% గా ఉన్న పన్నులను 18 శాతం గా మరియు 18 శాతం గా ఉన్న పనులను ఐదు శాతం గా సవరణ చేసినారని అన్నారు. అదేవిధంగా విదేశీ వస్తువులు వేడనాడి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి స్వదేశీ వస్తు ఉత్పత్తులు ప్రోత్సహించినట్లయితే దేశ ఆర్థిక స్వావలంబన భాగస్వాములు అవ్వాలని కోరినారు మన దేశంలో మన పరిశ్రమలు ఎంతో అభివృద్ధి చెంది మనకు ఎంత మేలు జరుగుతుందని కొనియా అన్నారు. కార్యక్రమంలో బిజెపిమండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు దండ వెంకట శ్రీనివాస్ కుమార్,పట్టణ మాజీ అధ్యక్షులు కొత్తూరు బ్రహ్మానందం, సీనియర్ నాయకులు నల్లబోతు రంగారావు, ఆకి సత్యనారాయణ,విగ్రహ దాత, మెట్టు శ్రీనివాసరెడ్డి, చేకూరి అన్నపూర్ణమ్మ, జాలాది రమాదేవి, ప్రజాపతి భవాని, దూళిపాళ్ల సుకన్య, ఆకి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొనినారు.

# సృష్టికర్త అల్లాహ్ ను ఆరాధించాలి

## జనాబ్ నజీర్ అహ్మద్ ఖాన్ సాహెబ్

**మంగళగిరి అక్టోబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
సృష్టికర్త అల్లాహ్ ను మాత్రమే ఆరాధించాలని, బహు దైవారాధన (షిర్క్) చేయకూడదని జనాబ్ నజీర్ అహ్మద్ ఖాన్ సాహెబ్ అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ మస్జిద్ -ఎ-మొహమ్మద్ లో శుక్రవారం ఆయన తౌహీద్ (దేవుని ఏకత్వం)అనే అంశంపై జుమా ప్రసంగం (ఖుత్బా) చేశారు. ముస్లిం లు శుక్రవారం జుమా నమాజ్ అనగానే గుసూల్ స్నానం చేసి తెల్ల బట్టలు ధరించి అత్తరు పూసుకుని మసీదులకు రావడమే కాదని, జీవితాల్లో మార్పు రావాలని, సంస్కరణ జరగాలన్నారు. పూర్తి ప్రపంచంలో ఏ ధర్మంలో లేనటువంటి గొప్ప ధర్మం ఇస్లాం ను అల్లాహ్ ఇచ్చారని గుర్తు చేశారు. శుక్రవారం కుత్బాలు జరుగుతున్న సందర్భంలో చెప్పేవారు, వినేవారు ఒకరినొకరు సంస్కరించుకునేందుకు మంచి అవకాశం ఏర్పడుతుందన్నారు. వాస్తవానికి శుక్రవారం జుమా నమాజ్ ద్వారా మన జీవితాల్లో సంస్కరణ అనేది జరుగుతుందా? అంటే ఎక్కువ శాతం కాదనే చెప్పాలన్నారు. జుమా నమాజ్ కు ప్రతి మసీదులో తక్కువ మంది ఉంటున్నారన్నారు. రంజాన్, బక్రీద్ పండుగలకు మసీదులు, ఈద్గాల తో పాటు రోడ్లు సైతం నిండిపోతాయని, వాస్తవానికి ఈద్ నమాజ్ నఫిల్ నమాజ్ అని, జుమా నమాజ్ ఫరజ్ నమాజ్ అన్నారు. ఈద్ నమాజ్ చదవకపోయినా ఇబ్బందేమీ లేదని, శిక్ష ఏమీ ఉండదన్నారు. అదే జుమా నమాజ్ చదవకపోతే అల్లాహ్ శిక్షిస్తాడన్నారు. పూర్తి ప్రపంచంలో ఇస్లాం ఒకటే దేవుని ఏకత్వంపై ఉందని మిగిలిన అన్నిచోట్ల దేవుడు త్రిత్వమై ఉన్నాడని, ముక్కోటై ఉన్నాడనే రకరకాల ఆలోచనలు ఉన్నాయన్నారు. అల్లాహ్ ను నమ్మిన ప్రతివారు స్వర్గంలోకి వెళ్లరని, అల్లాహ్ ను మాత్రమే నమ్మిన వారు స్వర్గానికి వెళతారన్నారు. మక్కా ముష్రిక్కులు



అల్లాహ్ ను నమ్మే వారిని అయితే ఆయనతోపాటు మిథ్యా దైవాలను కూడా నమ్మేవారని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో ముస్లింలు కూడా అలాగే ఉంటున్నారన్నారు. అల్లాహ్ దేవుడు అని నమ్ముతూనే దర్గాలకు వెళుతున్నారని, ఇటువంటి ఆలోచన ఉంటే తౌహీద్ ఆమోదయోగ్యం కాదన్నారు. అల్లాహ్ ముస్లింల దేవుడు అని ముస్లిమేతరులు కూడా నమ్ముతారని గుర్తు చేశారు. తౌహీద్ అనేది అరబ్బీ పదమని తెలుగులో ఏకత్వం అన్నారు. దైవాన్ని ఒకే ఒక్కడు గా నమ్మాలన్నారు. సమాజంలో చదువుకున్న వారిని, రిక్షా తొక్కే వారిని, ఆటో డ్రైవర్లను, చివరకు చదువు రాని వారిని అడిగినా దేవుడు ఒక్కడే అని , పైన ఉన్నాడంటారన్నారు. కానీ ఆచరణ దగ్గరకు వచ్చేసరికి మా కులదైవం, మా గ్రామ దేవత, మా వంశానికి ఒకే దైవం ఉన్నాడని చెబుతూ మారిపోతున్నారన్నారు. దేవుడు ఒక్కడే అని ప్రపంచంలో అందరూ నమ్ముతారని అయితే ఆ ఒక్క దేవుడు ఎవరు? ఆ ఒక్కరినే ఎందుకు నమ్మాలి? అనే విషయాన్ని సవివరంగా తెలుసుకోవాలన్నారు. కొత్త ఫోన్ కొంటే వాటి అప్లికేషన్లు అప్డేట్స్ అన్ని తెలుసుకుంటామని, ఇస్లాం గురించి తెలుసుకోవాలంటే మాత్రం నమాజు దాటి వెళ్లడం లేదన్నారు. మసీదులు నిర్మించడం మంచిదేనని, అయితే తౌహీద్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. తౌహీద్ మూడు రకాలు అని, ఈ మూడింటిలో ఏ ఒక్క దానిని నమ్మకపోయినా తౌహీద్ పరిపూర్ణం కాదన్నారు. పుట్టేవాడు దేవుడు కాదని, దేవుడికి తల్లిదండ్రులు కానీ సంతానం కానీ లేరని, ఆయనను పోలింది సృష్టిలో ఏదీ లేదన్నారు. వాస్తవానికి అందరి దేవుళ్ళు ఒక్కటి కాదు అని... అందరూ దేవుళ్ళు కలిపి ఒకే ఒక్క దేవుడు అన్నారు. పిలిచేవారు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను దానికి సమాధానం కూడా చెబుతాను అని దివ్య ఖురాన్ లో అల్లాహ్ స్పష్టంగా తెలియజేశారన్నారు. అమావాస్య రాత్రి నల్లని చీకటిలో నల్లని కొండపై నల్లని చీమ నడుస్తుంటే సప్తాకాశాలపై నుంచి అల్లాహ్ దాని నడకను చూడగలడని, దాని అడుగుల శబ్దం కూడా వినగలడన్నారు. అల్లాహ్ గొప్పతనం తెలుసుకోవాలంటే సప్త సముద్రాల్లో ఉన్న నీటిని సిరాగా, పూర్తి ప్రపంచంలో ఉన్న వృక్షాలను కలాలుగా మార్చినా పూర్తి కాదన్నారు. వృక్షాలు అరిగిపోయి, సముద్రాల్లో నీళ్లు అయిపోయినా అల్లాహ్ గొప్పతనం మాత్రం మిగిలే ఉంటుందన్నారు. అల్లాహ్ చిన్న వీర్యపు బిందువు ద్వారా మాతృగర్భాల్లో మనల్ని తీర్చిదిద్దాడని, ఆయనే ఉపాధి ఇస్తాడని, ఆయనే మరణాన్ని ఇస్తున్నాడని, ఆయనే మరణించిన తరువాత తిరిగి లేపేవాడన్నారు. అల్లాహ్ ను కాదని ఎవరెవరిని ఆరాధిస్తున్నారో వారు ప్రవక్తలైనా,రాజకీయ నాయకులైనా, సినిమా తారలైనా, పెద్ద పెద్ద మహారాజులైనా, ప్రపంచాన్ని ఏలిన చక్రవర్తులైనా, శ్రీమంతులైనా... ప్రతి ఒక్కరికీ (డీఓబీ) డేట్ ఆఫ్ భర్త్ ఉంటుందని, ఇది ఉన్న వారికి (డీఓడీ) డేట్ ఆఫ్ డెత్ కూడా ఖచ్చితంగా ఉంటుందన్నారు. నేటి సమాజంలో కొందరు కనబడని దైవాల గురించి ఎందుకని, మా తల్లిదండ్రులే దైవాలు అంటుంటారన్నారు. తల్లిదండ్రుల ద్వారా ప్రయోజనం చేకూరవచ్చునని అంతమాత్రాన వారు దైవాలు ఎంత మాత్రం కాదన్నారు.

# నందిగామ పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ



నందిగామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు నందిగామ పోలీస్ స్టేషన్ లో దసరా పండుగ సందర్భంగా గురువారం పోలీసులు వాడే తుపాకులకు ఆయుధ పూజ నిర్వచించారు. స్థానిక సీఐ వై వి ఎల్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజలో విజయదశమి పర్వదినాన పోలీస్ సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,వేద పండితులు దుర్భాకుల ఆంజనేయ ప్రసాద్ శర్మ వేదమంత్రాచారణతోశ్రీ కనకదుర్గ అమ్మవారి కి విశేష అర్చనలు ఆయుధ పూజ వేదొక్తంగా అమ్మవారి నామస్మరణతో కన్నుల పండుగ నిర్వహించారు.

# మహాత్మా గాంధీకి డాక్టర్ భార్గవరెడ్డి ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న డాక్టర్ భార్గవరెడ్డి



**సత్తెనపల్లి,అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్):**
మహాత్మా గాంధీజీకి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల. జాతిపిత మహాత్మ గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ముందుగ సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డు సబ్ జైలు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ అని, ప్రజలు ఆయన్ను మహాత్ముడని,జాతిపిత అని గౌరవిస్తారని,సత్యము,అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము గాంధీజీ ఆయుధాలనీ, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల,గ్రామ, వార్డు,పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రెండవ ప్రధాని ఎల్బీ శాస్త్రీకి వైఎస్సార్సీపీ ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న డాక్టర్ భార్గవరెడ్డి తదితర నాయకులు

**సత్తెనపల్లి,అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్):**
లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల.భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. అనంతరం గాంధీ చౌక్ వద్ద ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ...లాల్ బహదూర్ శాస్త్రి భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ సూత్రధారి అని,గాంధీజీకి నమ్మకస్తుడని,రైల్వే మంత్రిగా, హోం మంత్రిగా, ప్రధానమంత్రిగా, భారతదేశానికి సేవలు అందించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల,గ్రామ, వార్డు,పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా దేవీ నవరాత్రుల వేడుకలు

**సత్తెనపల్లి,అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి పట్టణంలో కొత్త పేట మహాలక్ష్మి చెట్టు నందు గణేష్ యువసేన ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కనకదుర్గా దేవి విగ్రహం వద్ద 10వ రోజు సందర్భంగా మహిషాసురమర్థిని దేవి అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు.10 రకాల మంగళహారతులతో కన్నుల విందుగా, చూడటానికి రెండు కళ్ళు సరిపోనంతగా వెలుగులు చిమ్ముతూ అమ్మవారి అవతారం కనిపిస్తుంది.ఈ సందర్భంగా గణేష్ యువసేన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ యువసేన ఆధ్వర్యంలో 11 రోజులు దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిం చాము. ఈ సందర్భంగా రోజు నైవేద్యంతో అమ్మవారిని పూజించడం జరిగింది. మరియు ప్రత్యేక అలంకరణ కూడా జరిగింది. అందులో భాగంగా 28వ తారీకున 5,000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించాము..అలాగే మహిళలు దేవీ నవరాత్రులు పూజలతో పాటు మరింత ఉత్సాహంగా కార్యక్రమం నిర్వహించడానికి లక్కీ డ్రాలు నిర్వహిం చాము.మహిళలు 11 గంటల వరకు పూజా కార్యక్రమంలో పాల్గొనడం కొత్తపేట అదృష్టంగా భావిస్తున్నాము..అలాగే గణేష్ యువసేన ఆధ్వర్యంలో వినాయక చవితి, దసరా దేవీ నవరాత్రులు వలే శ్రీరామ నవమి తదితర పండుగలు కూడా ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.



కొత్తపేట దేవీ నవరాత్రుల నిర్వాహక గణేష్ యువసేన సభ్యులు.

# అభివృద్ధి నిరోధకుల్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి : ప్రత్తిపాటి






- గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను అడ్డుకోవడం క్షమించరాని తప్పిదం
- యడ్లపాడు మండలంలో రూ.4కోట్ల 64 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ.. సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.
- బోయపాలెంలో జీఎస్టీ ఉత్సవ్ లో పాల్గొని ప్రజలకు స్వయంగా కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

**యడ్లపాడు అక్టోబర్3 లక్ష్యం న్యూస్**

ఐదేళ్ల పాటు సాగించిన అభివృద్ధి నిరోధక విధానాలను గతపాలకులు ఇప్పటికీ కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారని, కూటమిప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్ని అడ్డుకోవడానికి తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలంలో గురువారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత రూ.1 కోటి 94లక్షలతో బోయపాలెం నుంచి ఉన్నవ వరకు వేసే బీటీ రోడ్డు, 370 మీటర్ల సీసీరోడ్డు. డ్రైనేజ్ లనిర్మాణానికి, బోయపాలెం నుంచి లింగారావుపాలెం వరకు రూ.2కోట్ల 40 లక్షల సీఆర్డీఏ నిధులతో నిర్మిస్తున్న బీటీరోడ్డుకు శంఖుస్థాపన చేశారు. అనంతరం జాలాది గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవనం నిర్మాణపనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణకు అడ్డుకోవడం క్షమించరాని తప్పిదం..**

ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఎక్కడా ఒక్క కిలోమీటర్ రోడ్డు వేయని గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, కూటమిప్రభుత్వం వచ్చాక యుద్ధప్రాతిపదికన రోడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వానికి రోడ్లపై గుంతలు పూడ్చటం కూడా చేతకాలేదన్నారు. వారికి అభివృద్ధి చేయడం చేతగాదని, ఇతరులు చేస్తున్నా ఓర్చుకోలేరని ప్రత్తిపాటి చెప్పారు. ఐదేళ్ల పాటు రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రాకుండా చేసిన ఘనత పాలకులదేనన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వారి వైఖరి మారలేదని, వారి అభివృద్ధి నిరోధక చర్యలు ఇప్పటికీ కొనసాగుతునాయన్నారు. ఆసియాలోనే అతి పెద్ద డేటాసెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ముందుకొస్తే, అందుకు అవసరమైన భూ సేకరణను కొందరు కావాలనే అడ్డుకుంటున్నారని, వారి చర్యలు క్షమించరానివని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా వివిధ రంగాల పురోగతితో మరో 50 వేల మందికి ఉపాధి కల్పించే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మోకాలడ్డేవారిని ప్రభుత్వం చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి బోయపాలెం గ్రామంలో జీఎస్టీ ఉత్సవ్ లో పాల్గొని జీఎస్టీ సంస్కరణల సమాచారాన్ని తెలియచేసే కరపత్రాలను స్వయంగా ప్రజలకు పంపిణీచేశారు. అనంతరం స్థానిక ప్రజలకు ఉపయోగపడే మొబైల్ రేషన్ పంపిణీ వాహనాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దూరి వీరారెడ్డి , మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు , ముద్దన తులసమ్మ, పోపూరి రాఘవయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, కక్కెర నాగేశ్వరరావు, పిల్లి కోటేశ్వరరావు, శివ శంకర్రావు , రాజా సాహెబ్, శ్రీనివాసరావు, పోపూరి వెంకటేశ్వర్లు, పోపూరి రత్తయ్య, పోపూరి నాగేశ్వరరావు,తోకల రాజేష్, దివ్వెల కోటేశ్వరరావు, పంచాయితీ రాజ్ డి.ఈ బాలకృష్ణ, సిఆర్డీ డి.ఈ, ఏ.ఈ లు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కంచికచర్ల, నందిగామ ల లో పలు శుభాకార్యాలలో పాల్గొన్న విప్, ఎం. ఎల్. ఏ తంగిరాల సౌమ్య





పరిటాల శివకుమార్ భాగ్యలక్ష్మి దంపతుల నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు పరిటాల శివకుమార్ భాగ్యలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఓసి క్లబ్ నందు తెదేపా సీనియర్ నేత నన్నపనేని శివనాగేశ్వరరావు మనువడు కంచికచర్ల పట్టణ పోలింగ్ బూత్ కన్వీనర్ నన్నపనేని విజయభాస్కర్ కుమారుడు సాయి కమల్ నూతన వస్త్ర బహూకరణ వేడుకకుహాజరైయారు.

# నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**చిలకలూరిపేట అక్టోబర్ 3 లక్ష్యం న్యూస్**

పట్టణములోని బ్యాంకు కాలని శ్రీ సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమములో నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అధ్యక్షురాలు సువర్ణ కుమారి వృద్ధుల ఆశ్రమాన్ని దర్శించి వృద్ధులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసిఆశ్రమాన్ని నిర్వహిస్తున్న షేక్ అమీనా సేవలను నరేంద్ర సువర్ణ కుమారికొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు పాల్గొన్నారు.

నకరికల్లు,ఫైల్:1(ఫోటో):ప్రారంభిస్తున్న గజ్జల భార్గవరెడ్డి,నాగభూషణ రెడ్డి

# భవిరిశెట్టి బ్రదర్స్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ భార్గవరెడ్డి




శ్రీనివాసరావు,సుబ్రహ్మణ్యంలతో మాట్లాడుతున్న డాక్టర్ భార్గవరెడ్డి.

**సత్తెనపల్లి,అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్):**

భవిరిశెట్టి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావులను మర్యాదపూర్వకంగా కలిసిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల..సత్తెనపల్లి పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్తలు భవిరిశెట్టి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు గార్లను మర్యాదపూర్వకంగా కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ సందర్భంగా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిని దుశ్శాలువాతో సత్కరించిన భవిరిశెట్టి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం..ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు,పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్సీ ఆన్లైన్ సెంటర్ను ప్రారంభించిన గజ్జల బ్రదర్స్




**నకరికల్లు,అక్టోబర్ 3(లక్ష్యంన్యూస్):**

సీఎస్సీ ఆన్లైన్ సెంటర్ను ప్రారంభించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి, నాగభూషణ రెడ్డి.నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో వ్యాపార రీత్యా వర్ల మహేష్ ఏర్పాటు చేసుకున్న సీఎస్సీ ఆన్లైన్ సెంటర్ను ప్రారంభించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి,నాగభూషణ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత,ఎల్బీ శాస్త్రీలకు కాంగ్రెస్ పార్టీ నివాళులు




నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**సత్తెనపల్లి,అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్ ):**

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, భారతదేశ రెండవ ప్రధాని అయిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి,తదుపరి కాంగ్రెస్ పార్టీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కొనియాడటం జరిగింది. ఇరువురి త్యాగదనుల జీవితం మీద విశేషములు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ ప్రసంగిస్తూ లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్నప్పుడు 1965 లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఆయన జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని భారత ప్రజలకు అందించారు. జాతిపిత మహాత్మా గాంధీ గారు స్వతంత్ర ఉద్యమంలో కొట్లాదిమందికి నాయకత్వం వహించి అహింసా పద్ధతుల ద్వారా, సత్యాగ్రహాల ద్వారా స్వాతంత్రం రాబట్టుకోవటానికి ఆయన కోట్లాదిమంది భారతీయులను ఏకతాటిపై నడిపించారు .ఆయన 1948 జనవరి 30న విశ్వ హిందూ పరిషత్తుకు చెందిన గాడ్సే ద్వారా చంపబడిన్నారు. ఆయన నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహము, క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా స్వతంత్రం సంపాదించగలిగారు. అందువలన ఆయన అహింసా పద్ధతులు ప్రపంచవ్యాప్తంగా మారుమోగాయి.. ఇంకా ఈ కార్యక్రమంలో మాదం శెట్టి వేదాద్రి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ,షేక్ చాంద్ భాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొత్త లక్ష్మయ్య, పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి. కోట ఆనంద్, ముప్పాళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సిద్దెల మోహన్ రావు ,మాజీ సేవా దల్అధ్యక్షులు. జెట్టి శశేఖర్కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ .జిల్లెల్ల పా ల్ రాజు, అంబేద్కర్ యువజన సంఘం. షేక్ హైదర్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీ దాసు. మెకానిక్ శివ. అయ్యప్ప. అజీమ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. పోతల సంగీతరావు. కే హనుమంతరావు జి చార్లెస్. కోటేశ్వరరావు. మొదలగు వారు పాల్గొని నాయకులను కొనియాడారు.

# జి స్ టి 2.0 సంస్కరణలు ప్రజలకు ఏంతో ప్రయోజనం





**నరసరావుపేట అక్టోబర్ 03 (లక్ష్యం న్యూస్)::**
సూపర్ జి స్ టి సూపర్ సేవింగ్స్ వేడుకలో భాగంగా జి స్ టి 2.0 సంస్కరణలపై వాణిజ్యపన్నుల శాఖ, నరసరావుపేట వారి ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులతో స్థానిక మునిసిపల్ ట్రావెలర్ బంగాళా లో వర్కుషాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణం లోని వివిధ రంగాలలోని ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది. పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఇన్సూరెన్స్, ఆటోమొబైల్, ట్రాక్టర్ స్పేర్స్, మందులు, దుస్తులు, పాదరక్షలు, టి వి లు, ఎయిర్ కండిషనర్లు, స్టేషనరీ, ఇలా అనేక వస్తువులు, సేవలపై భారీగా పన్నులు తగ్గాయాని తెలిపారు. జి స్ టి 1.0 లో కొన్ని ఇబ్బందులు పడిన మాట వాస్తవం అని అయితే 2.0 మాత్రం నిజంగా ప్రజలకు భారీ ప్రయోజనాలు/మిగులు కల్పిస్తుందని తెలిపారు. ఈ జి స్ టి 2.0 సంస్కరణలవలన దేశావ్యాప్తంగా సుమారు రూ. 1.60 లక్షల కోట్లు, మన రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్లు ప్రజలకు ఆదా అవుతుందని వక్తలు తెలిపారు ఇప్పటివరకు ప్రజలు అనేక మార్గాలద్వారా రేట్లు తగ్గించిన విషయం వింటున్నప్పటికి పట్టణంలోని ప్రముఖులు ఈ విషయాన్నీ వర్కుషాపులో ధ్రువీకరించడంతో వర్కుషాప్ కి హాజరైనవారు అలాగే పట్టణ ప్రజలు రెట్ల తగ్గింపుపై నమ్మకాన్ని /హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరియు బస్టాండ్ సమీపంలో హ్యాండ్ ఆఫ్ కంపాషన్ (ఎన్జీవో) వారి సహకారంతోటి జి స్ టి 2.0 సంస్కరణలు పలు దుకాణాలు, ఇంటింటికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్, స్టీవెన్సన్ పాత్రో, నరసరావుపేట వాణిజ్యపన్నుల అధికారి ఎం.రామారావు, పల్నాడు జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.ఫణి రాజకుమార్, పల్నాడు జిల్లా డ్రగ్స్ & మెడిసిన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.వేణుమాధవ్, నరసరావుపేట పట్టణ ఛాంబర్ అఫ్ కామర్స్ & ఇండస్ట్రీస్ అధ్యక్షులు వనమా సాంబశివరావు మరియు కార్యదర్శి పచ్చిపులుసు సతీష్ కుమార్ మరియు పట్టణ చార్టెడ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలి శివప్రసాద్, సెక్రటరీ జి. మురళి కృష్ణ మరియు వల్లభ మిల్క్ డైరీ తరపున అకౌంట్స్ మేనేజర్ ఉడుతా వీరాంజనేయులు, హ్యాండ్ ఆఫ్ కంపాషన్ (ఎన్జీవో) అధినేత ఆనంద్ బెంజిమెన్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ జలాశయంలో వైభవంగా స్వామి వార్ల తెప్పోత్సవం




**విజయపురిసౌత్: అక్టోబర్ 03 శుక్రవారం (లక్ష్యం న్యూస్)**
స్థానిక గంగా పార్వతీ సమేత అమర లింగేశ్వర స్వామి వారి దేవ స్థానము (పేటేరు అమ్మ వారి ఆలయం) ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని స్వామి వార్ల తెప్పోత్సవం నాగార్జున సాగర్ జలాశయంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు.వేద మంత్రోత్సాల నడుమ అమరలింగేశ్వరస్వామి పార్వతి దేవి అమ్మవార్ల విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగింపు జరిపారు.అనంతరం స్థానిక లాంచీ స్టేషన్ నుంచి ప్రత్యేకంగా విద్యుద్దీపాలు,పష్పాలతో అలంకరించిన లాంచీలో స్వామి వార్ల తెప్పోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎన్.రామకృష్ణ శర్మ,ఆలయ ధర్మకర్తలు ఎం.శివరామ సత్యనారాయణ, సాంబశివరావు, వెంకటేశ్వర వరప్రసాద్, ఆడెపు నాగరాజు, జీవిజే కృష్ణమూర్తి, టి.శ్రీనివాస్, లలితా శంకర్,సుజాతదేవి ,ఈశ్వరమ్మ,వెంకటేశ్వరరావు,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణ నాగమ్మకు నివాళులర్పించిన గజ్జల బ్రదర్స్

**నకరికల్లు,అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్):**
నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన కర్ణ వెంకటరామిరెడ్డి మాతృమూర్తి నాగమ్మ అనారోగ్య కారణంగా పరమపదించారు. సమాచారం తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మరియు నాగభూషణ రెడ్డి కుంకలగుంట గ్రామంలోని నాగమ్మ నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



కర్ణ నాగమ్మకు నివాళులర్పించిన డాక్టర్ భార్గవరెడ్డి,నాగభూషణ రెడ్డి.

# ఆరోగ్యాంధ్రనే కూటమి ప్రభుత్వ ధ్యేయం




**వెల్దుర్తి : అక్టోబర్ 03 శుక్రవారం ( లక్ష్యం న్యూస్)**
ఆరోగ్యాధ్రానే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 66 మంది లబ్ధిదారులకు రూ. 47 లక్షల 72 వేలు విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్యం, సంక్షేమం రెండు కళ్ళురెండు కళ్ళుగా భావించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు

**-ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలకు నలుగురు మృతి మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం**
**- ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు సీఎం హెచ్చరిక**

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 3**
ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వేర్వేరు ఘటనల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. విశాఖపట్నం నగరంలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు,




పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో మరొకరు వర్షాల కారణంగా మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువన ఉన్న ఒడిశా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నదులకు వరద పోటెత్తుతోంది. వంశధార నదిలోకి 1.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, గొట్టా బ్యారేజీకి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లి బ్యారేజీకి 44 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని శ్రీకాకుళం కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల వల్ల విరిగిపడిన చెట్లలో 90 శాతం వరకు తొలగించి, రహదారులను పునరుద్ధరించినట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రభావిత జిల్లాల్లో 90 శాతం విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్లు నివేదించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి అధికారులను గట్టిగా హెచ్చరించారు.

# స్వచ్ఛ రైతు బజార్ అవార్డు కు ఎంపికైన ఎంవిపి రైతు బజార్




**విశాఖ పట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 3.**
విశాఖ నగరం లోని తమ రైతు బజార్ ను రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రైతు బజార్ అవార్డుకు ఎంపిక చేసిందని ఎంవిపి రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కె.వరహాలు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మున్సి పాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్ , స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్సు స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రధానం చేయనున్న ఈ అవార్డులకు తమ రైతు బజార్ ను ఎంపిక చేయడం తమకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా విజయవాడలో ఈనెల 6వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-2025 ప్రధానం చేయనున్నా రన్నారు. మొత్తం 21 కేటగిరీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డులను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రకటించిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు, జిల్లాల్లో 1257 అవార్డులు బహుకరించ నున్నా రన్నారు. వీటిలో భాగంగా విశాఖ జిల్లాకు 7 స్టేట్ లెవెల్ అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. వాటిలో ఎంపీపీ రైతు బజార్ కు కూడా స్వచ్ఛ రైతు బజార్ అవార్డు రావడం మార్కెటింగ్ శాఖాధికారులకు సంతోషంగా ఉందన్నారు. రైతు బజార్లో ఉన్నటువంటి మొక్కలకు ప్రత్యేక ఆకృతితో పెయింటింగ్స్ వేయడం వల్ల అవి ఎంతో ఆకర్షణగా ఉన్నాయని వీటి కోసం తాము చాలా కృషి చేశామన్నారు.

# వెంకయ్య స్వామి ఆశ్రమంపై వివాదాలు తగవు

**నెల్లూరు. అక్టోబర్ 03 లక్ష్యం ప్రతినిధి**
కోట్లాది మంది భక్తులు ఆరాధించే దేవుడాయన ఈఓగా బాలసుబ్రహ్మణ్యం జీవితాన్ని ఆశ్రమానికి అంకితం చేశారు బాలసుబ్రహ్మణ్యంకు అండగా భక్తులు...అనవసర వివాదాలు సృష్టించే వారి సంగతి వెంకయ్య స్వామే చూసుకుంటారు గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి భక్తులు, ఉభయకర్తలు, దాతలు తనను వేదాయపాలెం కార్యాలయంలో కలిసిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేజర్ల మండలం నాగులవెల్లటూరుకు చెందిన వెంకయ్య స్వామి 1982 ఆగస్టు 24న గొలగమూడిలో శాశ్వత యోగనిద్రలోకి చేరారు అప్పట్లో ఆయనను కుటుంబసభ్యులు, బంధువులెవరూ పట్టించుకోలేదు భక్తులే ఆయన సమాధికి గుడి కట్టించి పూజలు చేస్తూ వస్తున్నారు గొలగమూడిలో భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది కొన్ని వివాదాల నేపథ్యంలో హైకోర్టు గొలగమూడి ఆశ్రమ ఈఓగా టీటీడీ విశ్రాంత జేఈఓ బాలసుబ్రహ్మణ్యంను నియమించింది అప్పటికే ఐఏఎస్ అధికారిగా రిటైర్డ్ అయిన బాలసుబ్రహ్మణ్యం టాటా కంపెనీలో కీలక పోస్టులో ఉన్నారు హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆయన గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ బాధ్యతలు చేపట్టారు ఈఓగా బాలసుబ్రహ్మణ్యం, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ, రిటైర్డ్ హైకోర్టు జడ్జి, చీఫ్ ఇంజనీర్, ఇద్దరు చార్టెర్డ్ అకౌంటెంట్లతో పాటు భక్తులు, దాతలు కలిసి 13 మందితో హైకోర్టు కమిటీ నియమించింది కలెక్టర్, ఎస్పీ కూడా ప్రత్యేక అధికారులుగా ఆశ్రమ నిర్వహణను పర్యవేక్షిస్తారు 2006లో బాలసుబ్రహ్మణ్యం బాధ్యతలు చేపట్టేనాటికి ఆశ్రమ ఆస్తుల విలువ రూ.7 కోట్లు ప్రస్తుతం ఆశ్రమ ఆస్తుల విలువ రూ.200 కోట్లకు దాటింది వెంకయ్య స్వామికి తెలుగు ప్రజల్లోనే కాదు పొరుగు రాష్ట్రాల్లోనూ కోట్లాది మంది భక్తులున్నారు ఏటా 10 లక్షల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు ఒకటో తరగతి నుంచి జూనియర్ కళాశాల వరకు 450 మంది ఉచితంగా విద్యాభ్యాసం చేస్తున్నారు విద్యాలయాలకు నూతన భవనాలను నిర్మించారు ఎనిమిదేళ్ల పాటు టాటా కంపెనీలో సేవలందించినందుకు గాను యాజమాన్యం ఆయనకు ఇచ్చిన రూ.కోటి పారితోషికంతో ఆశ్రమ ఆవరణలో విద్యార్థుల హాస్టల్ కట్టించారు ఒక్క రూపాయి జీతం లేకుండా 24 గంటలూ వెంకయ్య స్వామి సేవలో తరిస్తున్నారు ఉచిత సేవలు అందించే ఆస్పత్రిని కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారు స్పెషలిస్టు డాక్టర్లు, 84 మంది సిబ్బంది






రోగులకు సేవలు అందిస్తున్నారు దివ్యాంగులకు కృతిమ అవయవాలను భక్తులకు ఉచితంగా ఇస్తున్నారు 2006లో తాను బాధ్యతలు చేపట్టేనాటికి ఆశ్రమ ఆవరణలో 15 గదులుంటే, ఇప్పుడు వాటి సంఖ్యను 200కి పెంచారు 53 ఎకరాల విస్తీర్ణంలో ఆశ్రమం అభివృద్ధి చెందింది బాలసుబ్రహ్మణ్యం ముగ్గురు కుమారులు కూడా ప్రముఖ కంపెనీల్లో పనిచేస్తూ ఏటా లక్షలాది రూపాయలు జీతం తీసుకుంటున్నారు ఆశ్రమ ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పెరిగిన నేపథ్యంలో బంధువుల పేరుతో కొందరు వివాదాలు సృష్టించడం తగదు బాలసుబ్రహ్మణ్యం అవినీతికి పాల్పడుతున్నారని హైకోర్టుకు ఫిర్యాదులు చేయడం దురదృష్టకరం కుమారులు రెండు ప్లాట్లు కొనుగోలు చేశారని ఫిర్యాదులు చేశారు. నెలకు లక్షలాది రూపాయలు జీతాలుగా తీసుకుంటున్న వారు రెండు ప్లాట్లు కొనుగోలు చేయలేరా వెంకయ్య స్వామి ఆశ్రమంపై బంధువుల పేరుతో వివాదాలు సృష్టిస్తే భక్తులు తిరగబడతారని గుర్తుంచుకోండి భక్తులందరం బాలసుబ్రహ్మణ్యంకు అండగా నిలుస్తాం ఐఏఎస్ అధికారిగా సుదీర్ఘకాలం అందించిన సేవలను గుర్తించి బాలసుబ్రహ్మణ్యంను అప్పట్లో ఎన్టీఆర్ తిరుమల జేఈఓగా నియమించారు తిరుమల చరిత్రలో తొలి జేఈఓ ఆయనే. కొత్తగా ఆ పోస్టు సృష్టించి బాలసుబ్రహ్మణ్యంకు ఆ బాధ్యతలు అప్పజెప్పారు 11 ఏళ్ల పాటు ఆయన టీటీడీ జేఈఓగా వెంకటేశ్వర స్వామికి నిజాయతీగా సేవలందించి మచ్చలేని అధికారిగా గుర్తింపు పొందారు ఉద్యోగ విరమణ అనంతరం టాటా కంపెనీలోనూ విశేష సేవలు అందించారు బాలసుబ్రమ్మణ్యంలోని అంకితభావాన్ని గుర్తించిన హైకోర్టు ఆయనకు బలవంతంగా గొలగమూడి ఆశ్రమ బాధ్యతలు అప్పజెప్పింది వెంకయ్య స్వామి ఆశ్రమానికి కూడా జీవితాన్ని అంకితం చేసి విశేష సేవలు అందిస్తున్నారు బాలసుబ్రహ్మణ్యంపై అనవసర ఆరోపణలు చేసే వారి అంతు వెంకయ్య స్వామే చూసుకుంటారు

# ఆటో డ్రైవర్లుకు అండగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల : అక్టోబర్ 03 శుక్రవారం (లక్ష్యం న్యూస్)**



వాహన మిత్ర ద్వారా రాష్ట్రంలోని 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది శుక్రవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా.., ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, అన్నీ వర్గాల సంక్షేమం పరుగులు పెడుతోందని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్ హిట్ గా సంక్షేమాన్ని అందిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాహన మిత్ర నగదు జమ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గ ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక రింగ్ రోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరుగుతోందని ఆయన చెప్పారు. అనంతరం మానుకొండ కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

# నల్లబోతు వారి నూతన వస్త్ర బాహూకరణ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి


నల్లబోతు వారి నూతన వస్త్ర బాహూకరణ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి

**సత్తెనపల్లి రూరల్ , అక్టోబర్ 3(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి రూరల్ మండలం ధూళిపాళ్ళ గ్రామంలో నల్లబోతు సీతారామయ్య తిరుమల ల కుమారుడు కార్తీక్ కుమార్తె హారిక ల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలక జైపాల్, నల్లబోతు శివన్నారాయణ ,ఎంపీటీసీ కుంభ బుజ్జి, మార్తా శ్రీను, నల్లగొర్ల పెదోడు, షేక్ మీరవలి, కంచెటి శివకోటి, నల్లబోతు పున్నయ్య,దంతం శ్రీను, కబీర్ దాస్, జానీ, తారక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO